# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

Contact
9948686969,9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 267 (కాంప్లిమెంటరీ కాపీ) 14-6 - 2024 పేజీలు : 14

Digital Edition


## సీతారామ ప్రాజెక్ట్ పేరు మారుస్తాం

### రాజీవ్ కెనాల్‌గా నామకరణం చేస్తాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

వార్త 2లో

గత ప్రభుత్వం రూ. 9వేల కోట్లు ఖర్చు పెట్టినా కూడా ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. జిల్లాలోని ములకలపల్లి మండలం పూసగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్‌ను తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరిశీలించారు.







## బాధ్యతలు స్వీకరించిన సిఎం చంద్రబాబు

- మెగా డిఎస్సీ...ల్యాండ్ టైటిలింగ్‌పై మలి సంతకం
- పెన్షన్ 4వేలు పెంచుతూ మరో సంతకం
- ఘనంగా స్వాగతం పలికిన అమరావతి రైతులు
- తిరుమల నుంచి నేరుగా కనకదుర్గ దర్శనం



## కాళేశ్వరంపై విచారణ వేగవంతం

### హరీష్ రావుకు నోటీసులు ఇచ్చే ప్రతిపాదన

వార్త 2లో

## తెలంగాణలో పాఠ్యపుస్తకాలు వెనక్కు

హైదరాబాద్,

తెలంగాణలో పాఠ్య పుస్తకాలు వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. బుధవారం పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు అధికారులు పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్‌లు పంపిణీ చేశారు. విద్యాశాఖ వీటిలో ముందుమాట మార్చకుండా ముద్రించింది. ఇది వివాదాస్పదం కావడంతో వాటిని వెనక్కి తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది.






## తిరుమల నుంచి పాలనా ప్రక్షాళన

వార్త 2లో

## నీట్ కుంభకోణంపై సుప్రీం పర్యవేక్షణలో దర్యాప్తు



వార్త 2లో



## రాష్ట్రంలో మహిళాశక్తి క్యాంటీన్లు

### ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష

### ఇతర రాష్ట్రాల క్యాంటీన్ల పనితీరుపై ఆరా

వార్త 2లో

## కెసిఆర్‌పై ఇడి కేసు నమోదు

### గొర్రెల కుంభకోణంలో విచారణ : ఎంపి రఘునందన్



మెదక్,

మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కేసు నమోదు చేశారని అన్నారు. ఇప్పుడే ఆ కేసు నమోదైందని అన్నారు. అనంతరం కేసీఆర్ ను విచారణ చేసేందుకు ఈడీ అధికారులు కూడా వచ్చినట్లు చెప్పారు. గొర్రెల కొనుగోలు వ్యవహారంలో ఈడీ ఈ కేసు నమోదు చేసిందని వ్యాఖ్యలు చేశారు. మెదక్ పట్టణ కేంద్రంలో జరిగిన దిల్ సే ములాఖాత్ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం హవెలి ఘనపూర్ మండలం ముత్తాయిపల్లి శివాలయంలో కూచానపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో రఘునందన్ రావు పూజలు చేశారు.

## ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న ప్రమాణం

### ప్రమాణం చేయించిన చైర్మన్ గుత్తా

హైదరాబాద్,

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రమాణ స్వీకారం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో ప్రమాణం చేశారు. మండలి చైర్మన్ ఛాంబర్ లో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు ఏ పదవి చేయలేదని తనను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిపించిన అందరికి దన్యవాదాలని అన్నారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసిన గ్రాడ్యుయేట్లందరికి ధన్యవాదాలని బాధ్యత గలిగిన వ్యక్తిగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణా రావు, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంఛార్జి దీపా దాస్ మున్షీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం

### స్వయం సమృద్ధి సాధించేలా కృషి

### బాధ్యతలు స్వీకరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

వార్త 2లో

## జి 7 దేశాల సదస్సులో పాల్గొననున్న మోడీ

### ప్రధాని మోడీ ఇటలీ పయనం

న్యూఢిల్లీ,

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటలీకి పయనమయ్యారు. ప్రధాని జార్జియా మెలోనీ ఆహ్వానం మేరకు ఆ దేశంలో ప్రారంభమైన జీ7 దేశాల వార్షిక సదస్సులో ఆయన పాల్గొన నున్నారు. కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం చేపడుతున్న తొలి విదేశీ పర్యటన ఇదే. దీనిపై ఆయన హర్షం వ్యక్తంచేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. జీ7 చర్చల్లో భాగంగా కృత్రిమ మేధ, ఇంధనం, ఆఫ్రికా, మధ్యధరా, గ్లోబల్ సౌత్ అంశాలపై ప్రధానంగా దృష్టిసారించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో పాల్గొనే ఇతర నేతలతో భేటీ అయ్యేందుకు ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఇటలీలోని బోర్గో ఎగ్నాజియా ప్రాంతంలోని ఓ లగ్జరీ రిసార్ట్‌లో జీ7 దేశాల సదస్సు (జూన్ 13-15) ప్రారంభమైంది. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు జో బైడెన్, ఇమాన్యుయేల్ మెక్రాన్, జపాన్, కెనడా, బ్రిటన్ ప్రధానులు ఫుమియో కిషిదా, జస్టిన్ ట్రూడో, రిషి సునాక్, జర్మనీ ఛాన్సలర్ ఇప్పటికే అక్కడికి చేరుకున్నారు.



# కాళేశ్వరంపై విచారణ వేగవంతం

## హరీష్ రావుకు నోటీసులు ఇచ్చే ప్రతిపాదన

**హైదరాబాద్,**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో బ్యారేజీల నిర్మాణంపై విచారణ ఊపందుకుంది. ఏజెన్సీలను అఫిడవిట్ ఫైల్ చేయమని కాళేశ్వరం కమిషన్ చైర్మన్ చీఫ్ జస్టిస్ చంద్రఘోష్ స్పష్టం చేశారు. ఆ అఫిడవిట్లపై విచారణ కొనసాగుతోందని వివరించారు. టెక్నికల్ అంశాలు సిద్ధమైన తర్వాత ప్రజా ప్రతినిధులకు నోటీసులు ఇస్తామని పేర్కొన్నారు. ఆ తర్వాత భారీ నీటిపారుదల శాఖా మంత్రి, ముఖ్యమంత్రిని విచారణకు పిలుస్తామని వెల్లడించారు. జూలై రెండో వారం లేదంటే ఆ తర్వాత విచారణకు పిలుస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావుకు త్వరలో నోటీసులు అందే అవకాశం ఉంది. ఆ తర్వాత కేసీఆర్‌కు ఇస్తారని తెలుస్తోంది. అంతకుముందు కాళేశ్వరం కమిషన్‌ను హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజనీర్లు కలిశారు. మధ్యంతర నివేదిక రెండు వారాల్లో సమర్పించాలని నిపుణులకు కమిషన్ స్పష్టం చేసింది. పూర్తిస్థాయి నివేదిక వీలయినంత త్వరగా అందజేయాలని రెండు కమిటీల ఇంజనీర్లకు కాళేశ్వరం కమిషన్ సూచించింది. టెక్నికల్ అంశాలకు సంబంధించిన విషయంలో అఫిడవిట్ ÷ల్ చేయాలని నిపుణుల కమిటీలకు కాళేశ్వరం కమిషన్ సూచించింది. త్వరలో మరోసారి ఫీల్డ్ విజిట్ చేస్తామని జస్టిస్ చంద్ర ఘోష్ వివరించారు. ఫిడవిట్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరిని బహిరంగ విచారణలో భాగస్వామ్యం చేస్తామని కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్ర ఘోష్ స్పష్టం చేశారు. విజిలెన్స్ రిపోర్ట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కమిషన్ ఇప్పటికే కోరింది. విజిలెన్స్ రిపోర్ట్ అందకపోవడంతో మరోసారి ప్రభుత్వానికి లేఖ రాయనుంది. బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై టెక్నికల్ అంశాలు పూర్తయిన తర్వాత ఆర్థికపర అంశాల మీద కమిషన్ దృష్టిసారించే అవకాశం ఉంది.

# రాష్ట్రంలో మహిళాశక్తి క్యాంటీన్లు

## ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష

## ఇతర రాష్ట్రాల క్యాంటీన్ల పనితీరుపై ఆరా

**హైదరాబాద్,**

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 'మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్'లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో క్యాంటీన్ సర్వీస్‌ల ఏర్పాటుపై గురువారం సచివాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా చేపట్టారు. సమావేశానికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, ఆరోగ్య శాఖ కమీషనర్ కర్ణన్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ హనుమంత రావు, టూరిజం శాఖ డైరెక్టర్ నిఖిల, టూరిజం కార్పొరేషన్ ఎండీ రమేష్ నాయుడు, తదితరులు హాజరయ్యారు.ఈ సందర్బంగా సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాల యాలు, బస్టాండ్‌లు పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్‌లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే,'అన్న' క్యాంటీన్ల పేరుతో కేరళలో, దీదీకా రసోయ్ అనే పేరుతో బెంగాల్‌లో నడుస్తున్న క్యాంటీన్‌ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో కనీసం150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్‌ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై ఈ సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు వివరించారు. ఈ క్యాంటీన్‌ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్‌ను సీఎస్ ఆదేశించారు.

# దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం

## స్వయం సమృద్ధి సాధించేలా కృషి

## బాధ్యతలు స్వీకరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**న్యూఢిల్లీ,**

బొగ్గు ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. విదేశాలపై ఆధారపడే రోజులు పోయేలా చూస్తామని అన్నారు. మోదీ హయాంలో కోతలు లేకుండా విద్యుత్ అందిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. అధికంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. దిల్లీలో గురువారం ఆయన కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మనం ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటున్నాం. రానున్న రోజుల్లో దిగుమతి తగ్గించి దేశీయంగా ఉత్పత్తి పెంచుతాం. ఖనిజాల అన్వేషణ, తవ్వకాల ద్వారా ఉపాధి కల్పనకు కృషి చేస్తాం. బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖల అధికారులు ఒక బృందంగా నిబద్ధతతో పనిచేస్తాం కిషన్‌రెడ్డి చెప్పారు. బొగ్గు, గనుల శాఖ మంత్రి తనకు ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు అప్పగించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దేశంలో విద్యుత్ లేకుండా, ఏ పని కూడా కాదని.. విద్యుత్ కోతల కారణంతో అనేక మంది రైతులు దేశంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మోదీ వచ్చిన తర్వాత విద్యుత్ కష్టాలు లేవన్నారు. పవర్ మినిస్టీ, రైల్వే మినిస్టీ, పర్యావరణ శాఖలకు, బొగ్గు గనుల శాఖకు అనుబంధం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. అన్ని మంత్రిత్వ శాఖలను కలుపుకొని ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో మనకు కావాల్సిన బొగ్గును మనం ఉత్పత్తి చేసుకుంటామని వెల్లడించారు. ఉపాధి అవకాశాలు పెంచడంపై నిర్ణయాలు తీసుకుంటామన్నారు. భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు అందరం పని చేయాలన్నారు. ప్రధాని మోదీ దేశ ఆకాంక్షలు కోసం ముందుకు వెళుతున్న ఆయనతో పాటు అందరూ నడవాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. దిల్లీలోని హోంశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

# నీట్ కుంభకోణపై సుప్రీం పర్యవేక్షణలో దర్యాప్తు

## కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే డిమాండ్

**న్యూఢిల్లీ,**

నీట్ కుంభకోణంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని కాంగ్రెస్ గురువారం మరోసారి డిమాండ్ చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ) డైరెక్టర్ జనరల్‌ని తొలగించాలని పునరుద్ఘాటించింది. ఈ అంశంపై దేశ ప్రజల్లో ఉన్న ఆగ్రహం పార్లమెంటులో కూడా ప్రతిధ్వనిస్తుందని కాంగ్రెస్ హెచ్చరించింది. నీట్ పరీక్ష వివాదంపై విచారణ చేపట్టాలన్న దేశవ్యాప్త డిమాండ్‌పై మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధ్యతా రాహిత్యం మరియు అవివేకమని మండిపడింది. గ్రేస్ మార్కులు ఒక్కటే సమస్య కాదని, నీట్ పరీక్షల్లో రిగ్గింగ్ జరిగిందని, ప్రశ్నాపత్రం లీకైందని, అవినీతి జరిగిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వ చర్యల కారణంగా 24 లక్షల మంది నీట్ అభ్యర్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా మోడీ ప్రభుత్వం రిగ్గింగ్, పేపర్ లీక్‌లతో కోట్లాది మంది యువకుల భవిష్యత్తును నాశనం చేసిందని మండిపడ్డారు. ఎగ్జామ్ సెంటర్, కోచింగ్ సెంటర్‌ల మధ్య సంబంధం ఏర్పడిందని, దీంతో నగదు చెల్లించు, ప్రశ్నాపత్రం తీసుకో అనే గేమ్ ఆడుతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం తన చర్యల పరిణామాలను ఎన్‌టిఎ భుజాలపై పడేసి, బాధ్యతల నుండి తప్పించుకోలేదని అన్నారు. నీట్ కుంభకోణంపై సిబిఐ దర్యాప్తు జరపాలని ఉద్ఘాటించారు. ఒకవేళ సిబిఐ విచారణకు మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేకపోతే , సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయమైన విచారణ జరిపించాలన్న కాంగ్రెస్ డిమాండ్‌కు కట్టుబడి ఉండాలని ఖర్గే పునరుద్ఘాటించారు.

# బాధ్యతలు స్వీకరించిన సీఎం చంద్రబాబు

## మెగా డిఎస్సీ...ల్యాండ్ టైటిలింగ్‌పై మలి సంతకం

## పెన్షన్ 4వేలు పెంచుతూ మరో సంతకం

## ఘనంగా స్వాగతం పలికిన అమరావతి రైతులు

## తిరుమల నుంచి నేరుగా కనకదుర్గ దర్శనం





కుటుంబ సమేతంగా



**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.41 గంటలకు సచివాలయం మొదటిబ్లాక్‌లోని తన ఛాంబర్‌లో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం హోదాలో సచివాలయానికి వచ్చిన చంద్రబాబుకు వివిధశాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు.. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి మెగా డీఎస్సీ దస్త్రంపై సీఎం మొదటి సంతకం చేశారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు ÷ల్‌పై రెండో సంతకం, సామాజిక పింఛన్లు రూ.4వేలకు పెంపు దస్త్రంపై మూడో సంతకం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగు, నైపుణ్య గణనపై ఐదో సంతకం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు సిఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు సచివాలయానికి వెళ్తున్న సీఎం చంద్రబాబుకు అమరావతి రైతులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. దారి పొడవునా పూలు చల్లి మహిళలు హారతులు పట్టారు. సీడ్ యాక్సెస్ రోడ్డు ప్రారంభంలో భారీ పూలదండలతో ఆయనకు స్వాగతం పలికారు. వారిని చూసిన చంద్రబాబు తన కాన్వాయ్ నుంచి దిగి రైతులకు అభివాదం చేశారు. వారితో ఆప్యాయంగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు ప్రయాణించే రోడ్డుమార్గం మొత్తం అమరావతి రైతులు పూలతో నింపేశారు. సీడ్ యాక్సెస్, మందడం, వెలగపూడి రోడ్ల మీదుగా సచివాలయం వరకు రకరకాల పూలతో రహదారులు నిండిపోయాయి. ఐదేళ్ల తర్వాత అమరావతి అభివృద్ధికి అడుగులు పడనుండడంతో చిన్న, పెద్ద, కులం, మతం తేడా లేకుండా స్వాగతం పలికారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొనడంతో మందడంలో భారీ జన సందోహం నెలకొంది. పెద్దఎత్తున బాణసంచా కాలుస్తూ చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. అంతకుముందు చంద్రబాబు విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రికి చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. తిరుమల పర్యటన ముగించుకొని ఇంద్రకీలాద్రికి చేరుకున్న సీఎంకు దేవాదాయ శాఖ కమిషనర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, ఆలయ ఈవో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# తిరుమల నుంచి పాలనా ప్రక్షాళన

## తిరుమలను ఐదేళ్లలో భ్రష్టు పట్టించారు

## ఎపిని నంబర్‌వన్‌గా తీర్చి దిద్దుతా

## తెలుగు రాష్ట్రాలకు పెద్దన్నగా ఉంటా

## ఇరు రాష్ట్రాల అభివృద్ధికి సహకరిస్తా

## సంపదను సృష్టించి పేదలకు పంచడమే లక్ష్యం

## శ్రీవారిని కుటుంబసమేతంగా దర్శించుకున్న సిఎం చంద్రబాబు

టిటిడి నుంచే పాలనా ప్రక్షాళన చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శ్రీవారి సమక్షంలో చెబుతున్నా.. నేను 5కోట్ల ప్రజల మనిషిని. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ 5 ఏళ్ళు ఎంతో ఇబ్బంది పడ్డారు. రాష్ట్రంలో ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడ్డారని అన్నారు. రాష్ట్రంలో ఇకపై పరదాలు, నియంత్రణ వుండదు. నేటి నుంచి ప్రజా పాలన ప్రారంభం అయ్యింది. గత 5ఏళ్లలో జరిగిన నష్టం అపారం. రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్ళింది. 2047 నాటి భారత్ ప్రపంచంలోనే మొదటి రెండు స్థానాల్లోకి వస్తుంది. 2047 విజన్‌తో ముందుకు వెళ్తానిని ప్రకటించారు. ఏపీ దేశంలోనే నెంబర్ 1న రాష్ట్రంగా ఉండాలి. తెలంగాణ అభివృద్ధి చెందాలి. తెలుగు రాష్ట్రాలకు పెద్దగా రెంటికీ మంచి జరిగేలా చూస్తానని అన్నారు. గురువారం ఉదయం చంద్రబాబు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీ వెంకటేశుని దర్శనం అనంతరం మీడియా తో మాట్లాడిన ఆయన.. శ్రీవారి ఆశీస్సుల కారణంగానే తమ కూటమి విజయం సాధించిందన్నారు. రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చారని.. 93 శాతం స్ట్రైక్ రేట్ గతంలో ఎప్పుడూ రాలేదన్నారు.తన ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు.. కేంద్ర మంత్రులు, పలువురు ప్రముఖులు హాజరయ్యా రన్నారు. తాను ఏ కార్యం చెయ్యాలన్నా ముందుగా తన కుల దైవమైన వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందుతానని చంద్రబాబు చెప్పుకొచ్చారు. 2003లో స్వామి వారికి వస్త్రాలు సమర్పించేందుకు వచ్చే సమయంలో నాపై క్లైమోర్ మైన్‌లతో దాడి చేశారు. ఆ దాడిని చూస్తే ఎవరు బ్రతకరు. కానీ శ్రీవారి ఆశీస్సులతో బయటపడ్డాను. దేవాన్ష్ పుట్టినరోజు నాడు శ్రీవారి అన్నదానానికి ప్రతి ఏటా విరాళం ఇస్తున్నాం. నేను ప్రతి రోజు గంటల తరబడి పూజలను చెయ్యను. ఒక్క నిమిషం మాత్రమే ధ్యానం చేస్తాను. శ్రీవారిని ఒక్కటే కోరుకుంటా. రాష్ట్ర ప్రజలు బాగుండాలి. దేశం అభివృద్ధి చెందాలి. సంపదను సృష్టించి పేద ప్రజలకు పంచే అవకాశం ఇవ్వాలని కోరుకుంటానని అన్నారు. హైదరాబాద్‌ని 1.0 విజన్‌తో అభివృద్ధి చేశాను. అప్పుడు చేసిన అభివృద్ధిని చూసి ప్రపంచంలోని దేశాధినేతలు హైదరాబాద్‌కి వచ్చారు. భారతదేశంలోని కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. నేను జైలులో ఉన్నప్పుడు నన్ను ఆదుకున్నది కుటుంబ వ్యవస్థనే. తిరువళ్ళ శనివారాల్లో ఉపవాసం వుండి స్వామి వారికీ పూజలు చేస్తాం. స్వామి వారి దర్శనానికి వచ్చే వాళ్ళు మళ్ళీ మళ్ళీ వచ్చి స్వామి వారిని దర్శించుకుంటుంటారు. మన రాష్ట్రం, దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా శ్రీవారి ఆలయాలు నిర్మించే విధంగా ముందుకు వెళ్తాం.' అని చంద్రబాబు చెప్పారు. పేదరికంలేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నిస్తా. ఆర్థిక అసమానతలు లేని విదంగా చర్యలు చేపడుతాం. టీటీడీతోనే ప్రక్షాళన ప్రారంభం అవ్వాలి. నా పర్యటనలోనూ పరదాలు కడుతున్నారు. టీటీడీలో పెద్ద ఎత్తున్న అవకతవకలు జరిగాయి. జనాలనూ నా దగ్గరకు రానివ్వకుండా కర్ఫ్యు వాతావరణం సృష్టించారు. నా కుటుంబానికి నేను ఏమి ఇవ్వాల్సిన అవసరం లేదు. 30 ఏళ్ల క్రితమే వాళ్ళకి వ్యాపారం పెట్టించా. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలని పిలుపునిచ్చా.. నా పిలుపు మేరకు ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. దురదృష్టం వల్ల అమరావతి, పోలవరం పడకేసింది. ఈ రెండింటిని అభివృద్ధి చెయ్యాలి. తిరుమల ఒక పవిత్రమైన దివ్య క్షేత్రం. తిరుమలని అపవిత్రం చెయ్యడం భావ్యం కాదు. వైకుంఠం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడం మంచి అనుభూతిని ఇస్తుంది. తిరుమలని ప్రక్షాళన చేస్తా. దేశం గర్వపడేలా ప్రక్షాళన జరుగుతుందన్నారు. తిరుమలని దరిద్రపు ప్రాంతంగా తయారు చేశారు. గత ఐదేళ్లలో తిరుమలలో వీరు చెయ్యని అరాచకం లేదు. తిరుమల కొండపై అపచారం చేసిన వాళ్ళు ఈ జన్మలోనే శిక్ష అనుభవిస్తారు. మంచిని ప్రోత్సహిస్తా.. రౌడీయిజాన్ని అణచి వేస్తా' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గతంలో తిరుమలలో అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, ఔషధ మొక్కలను పెంచి అభివృద్ధి చేశామని అన్నారు. తిరుమలకు వస్తే ఆరోగ్యం పెరగాలి అన్నదే తన సంకల్పం అన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ పేరు మారుస్తాం

## రాజీవ్ కెనాల్‌గా నామకరణం చేస్తాం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**భద్రాద్రి కొత్తగూడెం,**

గత ప్రభుత్వం రూ. 9వేల కోట్లు ఖర్చు పెట్టినా కూడా ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. జిల్లాలోని ములకలపల్లి మండలం పూసగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్‌ను తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మ[illegible]నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్..పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. 6 నెలల్లో చాలా ప్రాజెక్టులు సందర్శించానని.. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు చాలా అన్యాయం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రాజెక్ట్ పూర్తి అయ్యాక సీతారామ ప్రాజెక్ట్ కెనాల్‌కు రాజీవ్ కెనాల్‌గా పేరు పెడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం రూ. 2654 కోట్ల తో అయ్యే ప్రాజెక్టును రూ. 20,000 కోట్లు పెంచి ప్రజాధనాన్ని మాజీ సీఎం కేసీఆర్ దుర్వినియోగం చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. గత ప్రభుత్వం రూ. 8000 కోట్లు ఖర్చుపెట్టి కూడా ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారం వచ్చిన వెంటనే రివ్యూ చేసి ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. పనులు త్వరిత గతిన పూర్తి చేయటానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.ఆగస్ట్ 15 వ తేదీలోగా ? ప్రాజెక్ట్ పూర్తి చేసే విధంగా కార్యచరణ రూపొందిస్తామని భట్టి విక్రమార్క అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు పేరు మీద విచ్చల విడిగా డబ్బులు ఖర్చుపెట్టి ఒక్క ప్రాంతంలో కూడా నీరు ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కానీ ఈ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. ఆగస్ట్ 15 వ తేదీ నాటికి నల్గొండ, వైరా ప్రాంతాలకు లక్ష ఇరవై వేల ఎకరాలకు నీరు అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాటిచ్చారు.



## గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులకు స్వాగతం సుస్వాగతం



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

పదోన్నతి ద్వారా దోమ మండలానికి విచ్చేసిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జెడ్పిహెచ్ఎస్ దాదాపుర్, డి. అమర్నాథ్, అయినాపూర్ ఏ. బాబుచంద్, మోత్కూర్ ఎల్. మల్లేశ్వర్, దిరసంపల్లి బి. వెంకటయ్య, దోమ జి. ఆంజనేయులు, దోమ గర్ల్స్ బి. శ్రీనివాసులు, గుండాల్ పి. మల్లారెడ్డి జిహెచ్ఎం గార్లకు పి ఆర్ టి యు టీఎస్ దోమ మండల శాఖ అధ్యక్షులు ఆర్. కేశవులు, ప్రధానకార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి మండల శాఖ పక్షాన స్వాగతం - సుస్వాగతం తెలియజేశారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర బాద్యులు గోపాల్, లాల్య కృష్ణయ్య మండల, జిల్లా బాద్యులు భీమయ్య, వీరప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు స్వాగతం సుస్వాగతం



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

పదోన్నతి ద్వారా దోమ మండలానికి విచ్చేసిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జెడ్పిహెచ్ఎస్ దాదాపుర్, డి. అమర్నాథ్, అయినాపూర్ ఏ. బాబుచంద్, మోత్కూర్ ఎల్. మల్లేశ్వర్, దిరసంపల్లి బి. వెంకటయ్య, దోమ జి. ఆంజనేయులు, దోమ గర్ల్స్ బి. శ్రీనివాసులు, గుండాల్ పి. మల్లారెడ్డి జిహెచ్ఎం గార్లకు పి ఆర్ టి యు టీఎస్ దోమ మండల శాఖ అధ్యక్షులు ఆర్. కేశవులు, ప్రధానకార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి మండల శాఖ పక్షాన స్వాగతం - సుస్వాగతం తెలియజేశారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర బాద్యులు గోపాల్, లాల్య కృష్ణయ్య మండల, జిల్లా బాద్యులు భీమయ్య, వీరప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

## నిట్ ఫలితాల్లో మెరిసిన గిరిజన బిడ్డ



**భారతదేశంలోని అగ్రశ్రేణి నిట్ కళాశాలలో సీట్ సంపాదించిన కుల్కచర్ల కాంగ్రెస్ జిల్లా నాయకుడు విట్టల్ నాయక్ కూతురు అమ్మాయిలు బాగా చదువుకోవాలి, తల్లిదండ్రుల పట్ల శ్రద్ధ వహించాలి, ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి**

**ఆర్బిఓఎల్ చైర్మన్ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు విట్టల్ నాయక్ కూతురు భారతదేశంలోని అగ్రశ్రేణి నిట్ కళాశాలలో సీట్ సంపాదించడం గొప్ప విషయం అని ఆర్బిఓఎల్ చైర్మన్ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలు బాగ చదువుకొని రాష్ట్రంలో ఉన్నత చదువుల పరీక్షల్లో రాణిస్తున్నారు. స్వయం సమృద్ధిగా మరియు దేశానికి మంచి పౌరుడిగా మారడానికి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించడానికి వారు ప్రకాశించాలి. అదేవిధంగా జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. భారతదేశంలోని అగ్రశ్రేణి నిట్ కళాశాల తిరుచిరాపల్లిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంబీఏ సీటు సంపాదించుకున్న విఠల్ నాయక్ కుమర్తెను అభినందించి ఆశీర్వదించారు.ఎంత కష్టపడ్డా ఎంత సంపాదించిన విద్యార్థుల విజయాలను చూడటం చాలా ఆనందింప చేస్తాయని తల్లి తండ్రులతో పంచుకున్నారు.విఠల్ నాయక్ కుటుంబ సభ్యులని అభినందించారు.ఇదే ప్రోత్సాహం ముందు ముందు కూడా ఉండాలని ఏ విధమైన సహాయానికి అయినా మేము ఉన్నామని హామీ ఇచ్చారు.

## మంత్రాలు చేస్తున్నారని నెపంతో గొడ్డలితో దాడి



**-గొడ్డలి దాడిలో గాయపడిన మహిళ**

ప్రజా గొంతుక న్యూస్ నర్మట//జనగామ జిల్లా నర్మెట్ట మండల కేంద్రంలోని స్థానిక కురుమవాడలో మహిళపై గొడ్డలితో దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. నర్మే ట్ట ఎస్సై కే శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం నర్మట్ట గ్రామానికి చెందిన నక్కల రవి తండ్రి పోచయ్య కుటుంబ సభ్యులు గత కొద్ది కాలంగా అనారోగ్యం పాలవుతున్నారు. వారి పాలివారైనా నక్కల సత్తమ్మ భర్త గట్టయ్య (60) మంత్రాలు చేస్తున్నారని అనుమానంతో బుధవారం రోజున రవి సత్తెమ్మపై గొడ్డలితో దాడి చేసి గాయపరిచాడు. ప్రస్తుతం బాధితురాలు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని, ఆమె కుమారుడైన అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అన్నారు.

# విద్యార్ధులకు ప్రభుత్వ ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు






మధిర మండలం మాటూరుపేట పాఠశాలలో ఎహె యం ఎస్ కె ఇబ్రహీం అధ్యక్షతన తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి పోతినేని అరుణ చేతుల మీదుగా విద్యార్థినులకు ఏకరూప దుస్తులు అందజేయడం జరిగింది.

ఇట్టి సమావేశంలో తల్లిదండ్రులను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడులలోనే చదివించాలని, పిల్లలందరినీ నమోదు చేసి పాఠశాలలను బలోపేతం చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, సంవత్సరానికి రెండు జతల ఉచిత ఏక రూప దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న భోజనము, రాగి జావా, తదితర విద్యార్థుల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, విశాల వంతమైన పూర్తిగా వెలుతురు గల విద్యుదీకరణ గావించిన తరగతి గదిలోని విద్యార్థులకు ఆరోగ్యకరమైన బోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, అందరూ కూడా తమ వంతు కృషి చేస్తూ పిల్లలను ప్రైవేటు బడులకు వెళ్లకుండా మన ఊరి బడిలోనే పంపించి పిల్లల మరియు పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఏ ఏ పి సి అధ్యక్షురాలు శ్రీమతి పోతినేని అరుణ, ఉపాధ్యాయులు జంగం వీరయ్య, మన్నే నాగరాణి, ఏ ఏ పి సి సభ్యులు రాజకుమారి, కనకమ్మ, నాగలక్ష్మి, అరుణ, శివమ్మ, ఎస్తేరు, లక్ష్మి, తల్లిదండ్రులు, రాంబాబు, సౌజన్య , అక్కమ్మ, సంతోష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ బిఆర్ఎస్ అధికార ప్రతినిధి రమణి కాంగ్రెస్ లో చేరిక..

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ( ఆఫీసియల్ స్పోక్స్ పర్సన్) గురువారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజా పాలన పట్ల ఆకర్షితురాలై నిజాంపేట్ కార్పొరేషన్ లో అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేత%శీ% చేయడానికి మల్యాల రమణి బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి సమక్షంలో చేరారు.ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన తెలంగాణ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో పనిచేయడం వల్లనే కుత్బుల్లాపూర్ ముఖ్యంగా నిజాంపేట్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకీ బలోపేతం అవుతుందని పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేయాలని రమణి ని కోరారు.ఈ సందర్భంగా రమణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా పార్టీ బలోపేతం కావడానికి తన వంతు కృషి చేస్తానని ముఖ్యంగా నిజాంపేట్ కార్పొరేషన్ లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి పార్టీకి మంచి పేరు తెచ్చే విధంగా కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా అభివృద్ధి కృషి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ , డివిజన్ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి , హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తాం

: గోద శ్రీరాములు

వలిగొండ జూన్ 13 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలం లోని. చిత్తాపురం గ్రామంలో హత్యకు గురి అయిన కొల్లు నర్సిరెడ్డి ప్రథమ వర్ధంతి సభ చేగూరి పాపయ్య అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గోదా శ్రీరాములు సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్గొని గ్రామంలో స్తూపం ఆవిష్కరించి జండా ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ హత్యకు గురిఅయిన నర్సిరెడ్డి అంతకులను తగిన శిక్ష విధించాల్సిన అవసరం ఉందని అకారణంగా.హత్య చేశారని అన్నారు. నర్సిరెడ్డి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని, మాజీ శాసనసభ్యులు గుర్రం యాదగిరి రెడ్డి అనుచరులుగా ఉండి రైతుల కు ట్రాన్స్ఫార్మర్లు , నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయించారని అన్నారు గ్రామంలో పక్కా రోడ్లు కోసం కృషి చేశారని అన్నారు. గ్రామంలో మండలంలో పార్టీ కోసం నిర్మాణం చేయుటకు కార్యకర్తలని సంసిద్ధం చేశారని అన్నారు. మోడీ మత రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని పలు రాష్ట్రాలలో ఆర్ఎస్ఎస్, బిజెపి కార్యకర్తలు సామాజిక కార్యకర్తలపై దాడులు, హత్యలు, మానభంగాలు జరుగుచున్నప్పటికీ చర్యలు తీసుకోవటం లేదు. మత రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. . ఈ సమావేశంలో జిల్లా నాయకులు బోడ సుదర్శన్. సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, నర్సిరెడ్డి భార్య కుమారులు ఇందిర, శంకర్, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ళ యాదిరెడ్డి, ఎలగందుల అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,,నరిగే యాదయ్య, మచ్చ లక్ష్మీనారాయణ, సుద్దాల సాయికుమార్, మేడి దేవేందర్, రాచమల్ల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల పనులను పూర్తి చేయాలి

**- కలెక్టర్ ఉదయ్ కుమార్**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడమే కాక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నందున నాణ్యమైన విద్య అందుతుందని కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు.గురువారం ఉప్పునుంతల మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా బాలుర ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి విద్యార్థుల గణితంలో విద్యార్థుల ప్రతిభను పరిశీలించి అభినందించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల విడుదలైన నిధులతో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. అదే విధంగా గతంలో మన ఊరు మనబడి ద్వారా చేపట్టాల్సిన పెయింటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఉప్పునుంతల మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేసిన 33 పాఠశాలలకు ఒక్కో పాఠశాలకు లక్ష రూపాయల చొప్పున పాఠశాల కావలసిన మౌలిక వసతులు మరమ్మత్తులకు సంబంధించిన నివేదికలను వెంటనే సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు.

అనంతరం అచ్చంపేట ఆర్డీవో కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

అచ్చంపేట మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల ఎంపిక చేసిన 56 పాఠశాలలను క్షేత్ర స్థాయిల సందర్శించి ఒక్కో పాఠశాలకు లక్ష రూపాయల చొప్పున అవసరమైన మౌలిక వసతుల పనులను గుర్తించి నివేదికను వెంటనే సమర్పించాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ మాదవి, ఎంపీడీవో బాలచంద్ర సుజన్, యంఈఓ రామారావు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# దొడ్డి తాతారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన రేగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు పెద్ద అల్లుడు గడ్డం భాస్కర్ ఇటీవలే అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని చర్ల వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఈ కార్యక్రమంలో చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు.ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు దుమ్ముగూడెం అధ్యక్షులు అన్నె సత్యాలు సీనియర్ నాయకులు ముమ్మినేని అరవింద్, చింతా నాగబాబు,దొడ్డి సూరిబాబు ఇరసవడ్ల రాము.కాకి అనిల్.నేర్రబోయిన చంద్రశేఖర్.గోసులమురళి.పోడియం మురళి.కొంభతీని రాము.తడికల బుల్లేబ్బాయి.ఊబ్బ చంటి. వేల్పుల సమ్మయ్య.తూర్రం రవి. వేములవాడ కృష్ణ.రావుల కిషోర్.సృజన్.సాయి. బాలు.మైపా వేంకటేశ్వర్లు.తడికల వేంకటేశ్వర్లు.మరియు పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ పంజా రాజు.తదితరులు పాల్గొన్నారు

### కువైట్ అగ్ని ప్రమాద భారతీయ

# మృతులకు పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఎడారి దేశం కువైట్ లో భారతీయ కార్మికులు నివాసముండే అపార్ట్మెంట్ నందు జరిగిన అగ్ని ప్రమాదంలో మృతిచెందిన చెందిన 42 మంది భారతీయ మృతులకు పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతీయ మృతులకు కొవ్వొత్తులు వెలిగించి అశ్రు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. కువైట్ లోని మంగాఫ్ లో ఉన్న ఆల్ మంగాఫ్ అనే ఆరంతస్తుల భవనాన్ని ఎన్ బిటీసి కంపెనీ అద్దెకు తీసుకుందని భవనంలో సుమారు 195 మంది కార్మికులు నివసిస్తున్నారని వారిలో ఎక్కువ సంఖ్యలో కేరళ, తమిళనాడు, ఉత్తరాది రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారని తెలిపారు.భవనంలో నివాసముంటున్న కార్మికులంతా గాఢ నిద్రలో ఉన్నసమయంలో భవనంలో ఒక్క సారిగా మంటలు చెలరేగడం మాటలతో పాటు పొగ దట్టంగా వ్యాపించడం వలన ఊపిరాడక ఎక్కువ మంది కార్మికులు మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటన మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపిందని మృతుల్లో 42 మంది భారతీయులు ఉండటం మరింత బాధాకరమైన విషయమన్నారు. అగ్ని ప్రమాద ఘటన మృతుల కుటుంబాలకు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని



తెలియజేశారు.మృతుల కుటుంబాలను ప్రభుత్వాలు సహాయసహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ధుర్గేష్,గోపాల్,గోవర్ధన్ కుటుంబరావు,శైలంద్ర, జానకి రామయ్య, లింగయ్య,,రామనాథం, మూర్తి,వెంకట్ బాబు.మాధవి,కళ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో జేఈఈ మెయిన్స్ లో 44 ర్యాంక్ సాధించిన కోరేపాక శ్రీజని

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం//

అడ్వాన్స్డ్ ఫలితాల్లో అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కోరేపాక శ్రీజని జాతీయ స్థాయిలో 44 వ ర్యాంక్ తో ఉత్తమ ప్రతిభ సాధించి శభాష్ అనిపించుకున్నారు. ఆ విద్యార్థిని తండ్రి కోరేపాక ఆంజనేయులు (మాజీ సైనికులు) నల్గొండ లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో క్యాషియర్ గా పనిచేస్తున్నారు. కోరేపాక శ్రీజని విద్యాభ్యాసం టెన్త్ నారాయణ స్కూల్, హైదారబాద్ జీపీఏ 10/10 మరియు ఇంటర్‌లో నారాయణ కాలేజీ(హైదారాబాద్) 975 మార్క్స్ సాధించింది.

భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలనినల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఆకాంక్షించారు.

పోటీ పరీక్షల్లో మన సత్తా చాటి ర్యాంకులను సాధించడం సాధారణ విషయం కాదు. అందుకు ఎంతో పట్టుదల, శ్రద్ధ, అంతకు మించిన ప్రణాళిక కూడా ఉండాలి. అప్పుడే ర్యాంకు సాధించగలం. ఇటువంటి ఒక ప్రయాణమే ఈ విద్యార్థినిది. జాతీయస్థాయిలో 44వ ర్యాంకు సాధించడం ద్వారా జాతీయ స్థాయిలో ఐఐటి - ఇంజినీరింగ్ చేసే అవకాశం దక్కించుకుంది.



ఈ కార్యక్రమంలో.నల్లగొండ పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు భోనగిరి దేవేందర్,బి.ఆర్.యస్.వి రాష్ట్ర కార్యదర్శి చల్లా కోటేష్ యాదవ్,బోయ గూడెం రైతు బంధు సమితి అధ్యక్షుడు కున్ రెడ్డి లింగారెడ్డి,మాజీ నీటి సంఘం అధ్యక్షుడు మాలే సత్యం రెడ్డి,మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ కలిసిన

## ఆల్కాలిక్ మెటల్స్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ సభ్యులు.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్, దొమ్మర పోచంపల్లి లోని ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ అధ్యక్షులుగా ఎం.రాము గౌడ్ , కంపెనీ అడ్వైజర్లు గా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి లను ఇటీవల ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గురువారం యూనియన్ అధ్యక్షులు కౌన్సిలర్ ఎం.రాము గౌడ్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు, కంపెనీ ఉద్యోగులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కంపెనీ అడ్వైజర్ కూన శ్రీశైలం గౌడ్ ను ఆయన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. కంపెనీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ ఉద్యోగుల సంక్షేమం కొరకు యూనియన్ పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కౌన్సిలర్ ఎం.రాము గౌడ్, ప్రధాన కార్యదర్శి శంకర్, కమిటీ సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



### నీట్ పరీక్షలో జరిగిన

# అవకతవకలను సవరించాలని రాస్తారోకో

ప్రజాగొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట బస్టాండ్ వద్ద నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలను సవరించాలని రాస్తారోకో నిర్వహించారు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు వాసాల సుధీర్, ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వేజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో జమ్మికుంట ఆర్ఓబి బ్రిడ్జి వద్ద రాస్తారోకో ధర్నా నిర్వహించడం జరిగింది. పోలీసులు జోక్యం చేసుకొని ధర్నా రాస్తారోకో ను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షులు సజద్ మొహమ్మద్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ 2016లో నీట్ అనే పరీక్షను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది ఇది ఎంబీబీఎస్ చదవడం కోరకై ఎంట్రెన్స్ పరీక్షగా నీటిను నిర్వహించారు అందులో ఎన్ టి ఏ అనే సంస్థ నేడు ఈ పరీక్షల ఫలితాల విడుదలలో అవకతవకలు చేస్తూ ఈనెల 14వ తేదీన విడుదల కావలసిన పరీక్ష ఫలితాలను 10 రోజుల ముందుగానే విడుదల చేయడానికి ఇది ముమ్మాటికి స్కామ్ అని తేటతెల్లమైంది దీనిపై దేశవ్యాప్తంగా ఎన్ఎస్యుఐ మరియు యూత్ కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి భారీ స్థాయిలో పోరాటాలు చేస్తున్న ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థుల జీవితాలను ఎంబిబిఎస్ సీటును వారు బ్యాంకులలో లోన్లు తీసుకొని వారి బంగారాన్ని సైతం కుదపెట్టి వాళ్ళ పిల్లల భవిష్యత్తును బంగారమయం చేయాలనే ఉద్దేశంతో వారు రెండు సంవత్సరాలు అప్పులు చేసి నీటి కోచింగ్ లకు పంపిన కూడా నేడు ఈ ప్రభుత్వం వారిపై కనీస కనికరం లేకుండా చేస్తుందని నీటి పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.




ఈ కార్యక్రమంలో చాంద్ పాషా , ఫయాజ్ , అనిల్, సురేష్, వేణు , శశి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థిని భవ్య శ్రీ.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

చర్ల ఆంధ్రప్రభ విలేకరి,చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు.తోటమల్ల రమణ మూర్తి చిన్న కుమార్తె చి" భవ్యశ్రీ ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన. జేఈఈ అడ్వాన్స్ పరీక్షలకు దేశవ్యాప్తంగా రెండు లక్షల 50వేల మంది హాజరు కాగా. అందులో రెండు లక్షల 50 వేల మందిలోజేఈఈ అడ్వాన్స్ పరీక్ష రాసి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఐఐటీ సీటు సాధించిన నేపథ్యంలో గురువారం పినపాక మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చర్ల మండల పర్యటనలో భాగంగా చర్ల ప్రెస్ క్లబ్ కు విచ్చేసి విద్యార్థిని భవ్యశ్రీ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం నుండి ఓ దళిత విద్యార్థిని ఐఐటి సాధించటం ఎంతో గర్వకారణం అని అన్నారు. అలాగే విద్యార్థిని ఈ స్థాయికి రావడానికి కృషి చేసిన తల్లిదండ్రులను అభినందించారు.భవ్య శ్రీ ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఏజెన్సీ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు.ఈ సమావేశంలో చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోయం రాజారావు, కార్యదర్శి పోలిన లంకరాజు, సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు,చింతా నాగేంద్రబాబు, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నేం సత్యాలు, యూత్ నాయకులు కాకి అనిల్, సోషల్ మీడియా ఇన్చార్జ్ పంజా రాజు, రావుల కిషోర్,తుర్రం రవి, మండల సీనియర్ పాత్రికేయులు చిట్టి మల్ల శేషగిరి, కోనూరు రుద్రయ్య, గద్దం మణికుమార్, లక్ష్మణ్, చర్ల ప్రెస్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



## అమ్మదయ ఉంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126-జగద్గిరిగుట్ట డివిజన్ సీసలబస్తి లోని శ్రీ జైదుర్గ నవదుర్గ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలకు గురువారం ఎమ్మెల్యేలు వివేకానంద, అరికెపూడి గాంధీ ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో చండీ హెూమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన జై దుర్గ నవదుర్గ అమ్మవారిని కొలవడం ద్వారా అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కొలుకుల జైహింద్, పాపయ్య గౌడ్, విట్టల్ ముదిరాజ్, మెట్ల శీను, దాసు, అజ్రత్ అలీ, సాయిలు యాదవ్, విటల్, మహంకాళి, వెంకటేష్, బ్రహ్మచారి, భోగ రాజేష్, ఆంజనేయులు యాదవ్, రాయి రాజేష్, నరసింహారెడ్డి, నర్సింగ్ గౌడ్, లక్ష్మణ్, గణేష్, విగ్నేష్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## చాయ్ దూనీయా టీ షాప్ ను ప్రారంబించిన ఎం పి పి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి, చౌటుప్పల్ మండలం, కొయ్యలగూడెం ఎల్లగిరి ఎక్స్ రోడ్ లో నూతనంగా ప్రారంభించిన ప్రో: కొయ్యాడ సాయి చాయ్ దునియ టీ షాప్ ను ఎంపిపి తాడురి వెంకటరెడ్డి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి,మండల అధ్యక్షులు బోయ దేవేందర్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి,ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ఎస్సి సెల్ మండల.అధ్యక్షులు ఊదరిశ్రీనివాస్,కొయ్యలగూడెం గ్రామశాఖ ఎర్రగుంట వెంకటేష్ ఎల్లంబావి గ్రామశాఖ కంది రవికాంత్ రెడ్డి పాలది భిక్షపతి ,గుర్రం మోహన్ రెడ్డి, జూపెల్లి శివ, ఏలే మురళి, వనం రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డును అందుకున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ దాసరి రుణాదేవి



ప్రజా గొంతుక జూన్ 13 డివిజన్ ప్రతినిధి :

సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ వాసి అయినా దాసరి రుణాదేవి జూన్ 10 వ తేదీన మహారాష్ట్రలోని పూణే నిర్వహించిన బహుజన వెస్టర్న్ రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా వెస్టన్ ఇండియన్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ వారు అందించేటటువంటి అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ గారి చేతుల మీద హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ దాసరి రుణాదేవి బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డును వారి చేతుల మీద అందుకున్నారు. గత 20 సంవత్సరాలుగా వృత్తినిత్య సామాజిక సేవ చేసినందుకు అవార్డును గుర్తించి అందించారు.అవార్డును సెలెక్ట్ చేసినటువంటి సెలక్షన్ రాష్ట్ర కమిటీ మెంబెర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరైనారు అని తెలిపారు. బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేను మరింత ఉత్సాహంతో సమాజక ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు చేరువై అన్ని వర్గాలను కలుపుకొని పోయి సేవ చేశానని తెలిపారు.

## పార్థివదేహానికి పూలమలాల వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 16.వ వార్డులో ఉండేటువంటి కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకులు ఆవుల యేసు తండ్రి రాములు పరమపదించినారు వయసు (85) సంవత్సరాలు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజువారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, అంతటి బాలరాజు ఎండి యేజాస్,ఎండి ఖలీల్, చిలువేరు శ్రీశైలం, అంజయ్య, యాదయ్య , కరీం, తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్



ప్రజా గొంతుక జూన్ 13 డివిజన్ ప్రతినిధి
సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

వరంగల్, ఖమ్మం,నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన తీన్మార్ మల్లన్నకు నేడు హైద్రాబాద్ శాసన మండలిలో ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలలు,నూతనంగా ఎన్నికైన ఎంపీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, హార్ధిక శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

పేపర్ బాయ్ నుండి ఎమ్మెల్సీ దాక సాగించిన నీ ప్రయాణం సర్కార్ బడిలోనే సాగించిన నీ విద్యాభ్యాసంబతుకు కష్టాలను అనుభవించిన నీ బాల్యం ఈ రోజు ఓ అద్భుత అవకాశం కాంగ్రెస్ పార్టీ అందించింది పదేళ్ల నీ అలుపెరుగని పోరాటం అవినీతి ప్రభుత్వాల కోటలు బద్దలు కొట్టిన నీ సాహసం ఉక్కు సంకెళ్లు జైలు గోడల్లో నిర్బంధించిన చెక్కు చెదరనీ నీ మొండి దైర్యం ప్రతి క్షణం ప్రజల కోసం పరితపించే గొంతు ఈ చట్టసభలో అడుగుపెడుతునందుకు ఎమ్మెల్యే గారు అభినందనలు తెలిపారు.

## శ్రీరామ కూరగాయల మార్కెట్ నూతన కమిటీ ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లోని శ్రీరామ కూరగాయల మార్కెట్ సభ్యులందరు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు దేపరాజు,ఉపాధ్యక్షులు పిల్లలమర్రి జగదీష్,బొబ్బిల కాళేశ్వర్,ప్రధాన కార్యదర్శి షేక్ మునీర్ పాషా(బాబు),కార్యదర్శి యాట రాజు,కోశాధికారి అబ్దుల్ రషీద్,సాంస్కృతిక కార్యదర్శి పాశం వెంకటేష్,ప్రచార కార్యదర్శి కొడాలి దిలీప్ కుమార్,గౌరవ అధ్యక్షులు పిల్లలమర్రి యాదగిరి,నిమ్మల మల్లేశ్,గుండ్ల శంకరయ్య, పల్చం రాములు,సలహాదారులు బొబ్బిల్ల రాజేందర్,పిల్లలమర్రి చంద్రమౌళి,పిల్లలమర్రి దామోదర్,పాశం సత్తమ్మ,మల్లెపల్లి అంజమ్మ,గుండ్ల రాజు,బి మారయ్య,బాలగోని బక్కయ్య, దేప వెంకులు తదితరులు ఎన్నికైనారు.

## తాను చదువుకున్న పాఠశాలను సందర్శించి పిల్లలకు పెన్నులు.నోట్ బుక్స్ వితరణ.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలో గల మారుమూల గ్రామం అయిన రామానుజపురం గ్రామంలో జన్మించిన యలగల కృష్ణార్జునరావు తన గ్రామంలో చదువుకున్న పాఠశాల ను సందర్శించి పిల్లలకు ప్యాడ్స్, పెన్నులు,నోట్ బుక్స్ అందజేశారు. అనంతరం పిల్లలతో, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ నేను కూడా ఇదే పాఠశాల లో 1993 సంవత్సరంలో మొదటి బ్యాచ్ లో చదువుకున్నాను,అనంతరం పైచదువులు పూర్తిచేసుకుని ఇప్పుడు మన తెలంగాణ సెక్రటేరియట్లో లో పోలీస్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నాను మీరు కూడా ఉపాధ్యాయులు చెప్పిన విధివిధానాలను పాటిస్తూ ఉన్నతమైన చదువులు చదువుకోని గొప్ప ఉద్యోగాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో యలగల చందరావు ,యలగల రమేష్ ,కొరస నాగమణి ,ఉపాధ్యాయుడు పడిగా మురళి ,గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్స్ మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల ఫంక్షన్ హాల్స్ ఓనర్లు గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో సమావేశమై ఇట్టి సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు సుర్కంటి మహేందర్ రెడ్డి,అధ్యక్షులు దాచేపల్లి రాజు,ఉపాధ్యక్షులు ఎలమోని ఆగయ్య, సప్పిడీ సంజీవరెడ్డి,ప్రధాన కార్యదర్శి రిక్కల బాలకృష్ణారెడ్డి,కార్యదర్శి తాలపల్లి సుధాకర్ రెడ్డి,కోశాధికారి పాలడుగు వెంకటేశం,కార్యవర్గ సభ్యులు మరుపాక సైదులుగౌడ్,వినుకొండ సత్యనారాయణ,రిక్కల మహేందర్ రెడ్డి,పాలడుగు భిక్షపతి,పాలకుర్ల గిరి,గుంటూరి సుబ్రమణ్యం,గట్టు సాయికిరణ్, కడగంజి శ్రీశైలం తదితరులు ఎన్నికైనారు.

# ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్

ప్రజాగొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ ని విమర్శించే స్థాయి ప్రణవ్ కి లేదని బీఆర్ఎస్ సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి అన్నారు. గురువారం హుజరాబాద్ లోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వారం రోజులుగా ఫ్లై యాష్ స్కాం గురించి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి కనుసన్నలోనే స్కామ్ జరుగుతుంది అని ఆధారలతో నిరూపిస్తే ఇప్పటివరకు మంత్రి ఎందుకు స్పందించడం లేదని ఆయన అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఫ్లై యాష్ ను రామగుండం నుంచి ఖమ్మం కి తరలిస్తూ కోట్లు గడిస్తున్నారని ఇందులో కాంగ్రెస్ ఎమ్మెల్యేల తో పాటు మంత్రికి కూడా ముడుపులు అందుతున్నాయని అన్నారు. నిబంధనలకు లోబడి యాష్ తరలిస్తే తమకి ఇబ్బంది లేదని ఎమ్మెల్యే చెప్పినప్పటికీ హుజరాబాద్ మార్గం గుండా కాకుండా హుస్నాబాద్ నుంచి ఫ్లై యాష్ తరలించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన అన్నారు. హుజురాబాద్ ప్రజల ఓట్లతోటి గెలిచిన ఎమ్మెల్యే హుజురాబాద్ ప్రజలు సమస్యలపై స్పందిస్తుంటే ఎమ్మెల్యేను అడ్డుకుంటామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. సొంత ఊర్లో మెజారిటీ తీసుకురాని ప్రణవ్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని రోడ్లమీద తిరుగనివ్వమని చెబుతున్న



కాంగ్రెస్ నాయకులను అవినీతిపరులకు సహకరిస్తే మిమ్మల్ని తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడూరు ప్రతాప్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరుమళ్ళ సురేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, కొండ నరేష్, మిడిదొడ్డి అశోక్, మాజీ సర్పంచులు మిడిదొడ్డి ఎల్లయ్య, కన్నబోయిన తిరుపతి, సతీష్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు గేదెలు మృతిచెందిన వ్యక్తికి ఆర్థిక సాయం

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ పరిధిలోని చౌడాపూర్ మండలంలోని లింగన్నపల్లి గ్రామానికి చెందిన వడ్డెర లాలుకు సంబంధించిన ఐదు గేదెలు గతవారంలో పిడుగు పాటు కారణంగా మృత్యువాత పడ్డవిషయం అందరికీ తెలిసిందే. ఈవిషయాన్ని తన సహచరుల ద్వారా తెలుసుకున్న కాసాని జ్ఞానేశ్వర్ వడ్డెర లాలు కు తన సహచరులైన రామన్న మాదిగ, వెంకటయ్య ముదిరాజ్ ల చేతుల మీదగా ఐదువేల రూపాయలు నగదును ఆర్థిక సాయంగా అందించారు.పరిగి నియోజకవర్గ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ బిడ్డలకు ఎప్పుడు ఏం జరిగినా అండగా ఉంటానని,తాను, తన అనుచరులు అందరికీ అందుబాటులో ఉంటామన్నారు. గేదెలు మృత్యువాత పడడంతో అధైర్యపడవద్దనీ వడ్డెర లాలూ కు భరోసానిచ్చారు.ఈకార్యక్రమంలో దత్తు,రాములు,లక్ష్మీనారాయణ, మాసని వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమంలో వలిగొండ రచ్చబండ రచ్చ రచ్చ

వలిగొండ జూన్ 13 ప్రజా గొంతుక ప్రతినిధి

ఆనాటి తెలంగాణ రాష్ట్ర పోరాటంలో వలిగొండ మండలం ఉద్యమానికి ఊపిరిగా నిలిచింది అనేకమంది ఉద్యమకారులు ఒక్కొక్కరిది ఒక్కొక్క చరిత్ర అలానే వలిగొండలో జరిగిన రచ్చబండ కార్యక్రమాన్ని ఉద్యమకారులు ఒప్పుకోలేదు ఆనాటి సమైక్య పాలకులు రచ్చబండ కొనసాగిస్తామంటూ అహంకారంతో మాట్లాడినారు మరి తెలంగాణ ఉద్యమకారులు చూస్తూ ఊరుకుంటారా రచ్చబండ వద్దే వద్దంటూ రచ్చ రచ్చ చేశారు అందులో భాగంగా ప్రగతిశీల భావాలు కలిగిన శీలం స్వామి బత్తిని రవీందర్ అనే ఉద్యమకారులు మా తెలంగాణ మాకు కావాలంటూ రచ్చబండకొస్తున్న ఆంధ్ర పాలకులారా



ఖబర్దార్ అంటూ రచ్చబండ కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తూ వారి పోరాట స్ఫూర్తితో మెయిన్ రోడ్డుపై ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు వారిని కిందకి దింపడానికి ఆనాటి ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్పీ రంగంలోకి దిగి నయానో భయానో. వారిని దించడానికి ప్రయత్నం చేసిన వారస సేమ్ రా ఒప్పుకోలేదు మాకు తెలంగాణ రాష్ట్రమే కావాలి రాష్ట్రం కోసం దేనికైనా సిద్ధపడతామని వారన్నారు అప్పటికి వలిగొండ ప్రజానీకమంతా ఏకమై వారికి తోడుగా నిలిచారు వలిగొండ మండల కేంద్రానికి చెందిన యాట సంధ్య . అదే రోజు సమైక్య పోలీసులతో వాగ్వి దానికి.దిగారు. సంధ్యకు. తోడుగా మహిళా లోకం కదిలి వచ్చింది.అలాంటి ఉద్యమ యోధులను.కన్నా వలిగొండకు మరొకసారి ఉద్యమ వందనాలతో వలిగొండ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం

## ముంపు నివారణకు శాశ్వత ప్రాతిపదికన ప్రణాళికలు సిద్దం చేయాలి : రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క,స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.
ములుగు జూన్ 13:

ములుగు జిల్లా లో భవిష్యత్తులో ముంపు నకు గురి కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ప్రణాళికలను రూపొందించాలని పంచాయి తీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి షభరిష్, ఐటిడిఏ పీ. ఓ. చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్పి ఏటూరు నాగారం మహేష్ బి గితే,డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి, వరద సంసిద్ధత, వరద ముంపు నివారణకు చర్యలు, అభివృద్ధి పనులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో పంచాయితీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కూలంక శంగా సమీక్షించి, సమర్ధ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవి కాలం లో గ్రామాలలో ప్రజలకు త్రాగునీరు అందించడానికి అధికారులు, సిబ్బంది చేసిన కృషిని అభి నందించారు. వర్షకాలంలో భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో గతంలో జిల్లా లో ముంపునకు గురై ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారో అలాంటి సమస్య తిరిగి పునరావృతం కాకుండా చూడాలని, ఎన్నికల నేపథ్యం లో మూడు నెలల సమయం వృధాగా పోయిందని, వర్షాకాల సందర్భం గా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వరదలు సంభవించే క్రమం లో ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నీరు నిల్వ ఉండకుండా ఏదో ఒక మార్గం గుండా బయటకు వెళ్లిపోయేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే వరద నీటిని దారి మళ్ళించే విధంగా సాంకే తికంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆయా విభాగాల ఉన్నతాధికారుల తో సంప్రదించాలని అన్నారు. జిల్లాలో వరదల నేపథ్యంలో ఏర్పడ్డ పరిస్థితులు పునరా వృతం కాకుండా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ప్రభుత్వం నుండి నిధులను తీసుకురావడాని కృషి చేస్తానని మంత్రి తెలిపారు.

ప్రత్యేక అధికారులు గ్రామాలలో పర్యటిస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. పనులలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చ రించారు. వరదల సమయంలో జిల్లా యంత్రాంగం అప్రమ త్తంగా ఉండాలని అన్నారు. వర్షా కాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి ప్రణాళికలు సిద్ధం చేసుకోవా లన్నారు. అధికారులు సిద్ధం చేసే ప్రణాళికలు,అంచనా పనులు శాశ్వత పరిష్కారం చూపే విధంగా ఉండాలని అన్నారు.

వర్షాకాలం లో త్రాగునీరు కలుషితం కాకుండా అధి కారులు జాగ్రత్త తీసుకోవా లన్నారు.

వైద్యాధికారులు వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మారుమూల మండలాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిందిగా, సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మాతా శిశు మరణాలు, చిన్నపిల్లల్లో వచ్చే రక్తహీనత సమస్యలు, టీబి, అంటు వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలు జరిగే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.

అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి అధికారంలో అడిగి తెలుసు కుని, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించి పనులు పూర్తి కాకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు జరుగుతున్నాయని, దృష్టికి వచ్చాయని పనులు వెంటనే పూర్తి చేయాలని లేకుంటే కాంట్రాక్టర్ లను తొలగించడం జరుగుతుందని తెలిపారు.



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపద్యం లో గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహించాలని ,స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని ,ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయం లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, వరదల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని అన్నారు.

రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని వరద ముంపునకు గురికాకుండా ఏలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలో, గతం లో 2023 సం.లో వరద ముంపును ఎదుర్కొనడానికి ఎలాంటి చర్యలు చేపట్టడం జరిగిందో పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఇరిగేషన్, నేషనల్ హై వే, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి,ఎలక్ట్రిసిటీ, ఇంజనీరింగ్ అధికారులు,9 మండలాల ప్రత్యేక అధి కారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# సీఎంను కలిసిన గ్రామీణ ఆర్ఎంపీ, పీఎంపీలు

**– స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి**

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల జిల్లా నస్పూర్: తెలంగాణ ఆర్ఎంపీ, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి కలిసి ఆర్ఎంపీ, పిఎంపిలపై రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలను నిలిపివేయాలని కోరుకుంటూ ముఖ్యమంత్రి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సమస్యను సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని తనిఖీలను నిలిపివేయాలని పై అధికారులకు ముఖ్యమంత్రి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ మరియు మంచిర్యాల జిల్లా కమిటీ, కరీంనగర్ జిల్లా కమిటీ, జనగామ జిల్లా కమిటీ, నల్గొండ జిల్లా కమిటీ, వరంగల్ రూరల్ కమిటీ, హైదరాబాద్ రాష్ట్ర అధ్యక్షులు నేతి రాజేశ్వరరావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హనుమంతరావు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బొంగుని రాజమౌళి, ఉపాధ్యక్షులు రోడ్డ రాజేశం, ప్రచార కార్యదర్శి సుంచు శంకర్ వర్మ, మంచిర్యాల్ పట్టణ నాయకులు వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## 19నుండి 21వ వరకు జరిగే సాంస్కృతిక శిక్షణా తరగతులను "జయప్రదం చేయండి"

–నంది అవార్డు గ్రహీత దామెర విజయకుమార్ అలియాస్ కృష్ణ

**వరంగల్ జూన్ 13 (ప్రజా గొంతుక):**

గ్రేటర్ వరంగల్ నగరంలోని 100 పీట్ల రోడ్డు సమీపంలో ఈనెల 19 నుండి 21 వరకు జరిగే తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా సమితి ఆధ్వర్యంలో పాటలు, కోలాటం, డప్పు, పల్లె కళలు, నృత్యరూపకం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని నంది అవార్డు గ్రహీత దామెర విజయ్ కుమార్ అలియాస్ కృష్ణ పిలుపునిచ్చారు. తెలుగు సాంస్కృతిక రంగంలో తనదైన శైలిలో ప్రజానాట్యమండలి ఒక మలుపు తీసుకువచ్చింది. కళ ప్రజల కోసమనే ఆశయాన్ని వివిధ కళారూపాలకు నిత్య జీవిత సమస్యలను ఇతివృత్తాలుగా చేసి ప్రజలను చైతన్య పరిచింది. ఆ క్రమములోనే మాభూమి, ముందడుగు, పరివర్తన మొదలగు నాటకాలు జీవ కళలైన జానపదాలను నూతన ఇతివృత్తాలతో జన రంజకంగా చేసి ప్రదర్శనలు ఇచ్చింది. దాని ఫలితమే నీటికి వెలుగులో ఉన్న బుర్రకథ, ఒగ్గు కథ, పల్లె సుద్దులు మొదలగు కళారూపాలు వెలికి తీసింది. అన్నదాతలైన రైతులు సంపద సృష్టికర్తలైన కార్మికులు మహిళలు యువకులు, విద్యార్థుల సమస్యలపై వేలాది పాటలు వివిధ కళారూపాల ద్వారా రాష్ట్రంలోని పేద, వృద్ధ కళాకారులకు పెన్షన్స్ ఇళ్ల స్థలాలు గుర్తింపు కార్డుల కోసం అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి, ఫలితాలు సాధించింది. సాహిత్యము కళలు జాతి సాంస్కృతికి ప్రతిబింబాలు ఆధునిక నాటక రంగం కేవలం పరిషత్ ల ద్వారానే బ్రతుకుతున్నది. పౌరాణిక పద్య నాటకాలు జానపదాల



క్రమం ఔత్సాహిక రంగం అంతరించి పోతున్నాయి. వీటన్నింటిని పరిరక్షించ వలసిన

బాధ్యత ప్రభుత్వం పైన మన అందరి పైన ఉందని అన్నారు. అందుకోసం యువతలోని కళలను వెలికి తీసి వారికి నైపూణ్యత గల కళారూపాలను తర్ఫిదును ఇచ్చి అభ్యుదయ కరమైన భావాలు గల కళాకారులను తయారు చేసేందుకు తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో గ్రీన్ సిటీ 100 పీట్ల రోడ్డులో పాటలు– డప్పు, కోలాటం, పల్లె కలలు నృత్య రూపకం శిక్షణ తరగతులు నిర్వహించేందుకు యువ కళాకారులు పాల్గొన్నారు. శ్రమతోను వ్యయముతోను కూడినది కావున కళాకారులు కళాభిమానులు ఆర్థికంగా సహకరించి జయపుదామని అన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**అంటువ్యాధులు రాకుండా గ్రామ ప్రజలు ముందు జాగ్రత్త పాటించాలి**
**పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి**

**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):** వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆశా కార్యకర్తలకు, పంచాయతీ కార్మికులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా ముందు జాగ్రత్తగా గ్రామ ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశు భ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటు వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని చెత్తా, చెదారాలు గ్రామపంచాయతీ నుండి ఇచ్చిన చెత్త డబ్బులలో వేసి గ్రామ పంచాయతీకి కార్మికులకు సహకరించాలని తెలిపారు. పరిసరాలు శుభ్రంగా లేకపోతే జ్వరం,మలేరియా,డెంగు వంటి విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ముఖ్యంగా ఇంటి దగ్గర ఉండే కుండలలో,పాత టైర్లలో నీరు నిల్వ ఉంచకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో దళిత





సంఘం నాయకులు సొసైటీ మాజీ డైరెక్టర్ కామునిపల్లి వెంకటయ్య, నాగని ఆంజనేయులు, నర్సులు జంగమ్మ, జ్యోతి,ఆశా కార్యకర్తలు,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## భారీగా కురిసిన వర్షానికి ఒరిగిపడిన విద్యుత్ స్తంభాలు



**ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు**

మధిర మండలం వ్యాప్తంగా భారీగా కురిసిన వర్షానికి తెగిపడిన విద్యుత్ తీగలను పునరుద్ధరించే పనులు విద్యుత్ శాఖ ఇంజనీర్స్ మరియు క్షేత్రస్థాయి సిబ్బంది ముమ్మరం చేశారు. మధిర 33 కెవి సబ్ స్టేషన్ కు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వైరా డివిజన్ డి ఈ శ్రీ కృష్ణ మధిర పట్టణ సబ్ డివిజన్ ఏడిఈ అనురాధ మధిర పట్టణ ఏఈ అనిల్ కుమార్ స్వీయ పర్యవేక్షణలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దశలవారీగా మధిర పట్టణంలోని అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అందించబడును. ముఖ్యంగా మధిర వన్ టౌన్ పరిధిలో వర్తక సంఘం, సాయిబాబా గుడి రోడ్డు ఆజాద్ రోడ్డు ముస్లిం బజార్ గుడి నగర్ గూడెల్లి నగర్ శివాలయం దగ్గర విద్యుత్ స్తంభాలు నేలకొరిగినాయి. బ్రాహ్మణ బజార్ నందు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి.పూర్తిస్థాయిలో విద్యుత్తు సరఫరా పునరుద్ధరణకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉన్నది అని మధిర ఏడిఈ అనురాధ తెలియజేస్తున్నారు.

## రైతులు పంటల సాగులో మెలకువలు పాటించాలి



**మాడ్గుల/ప్రజా గొంతుక**

: రైతులు పంటల సాగులో మెలకువలు పాటించి అధిక దిగుబడులు పొందాలని మాజీ వార్డ్ సభ్యుడు మార్పాకుల వెంకటనారాయణ గౌడ్ తెలిపారు. నకిలీ విత్తనాలు పొలాల్లో నాటి రైతులు మోసపోవొదని చెప్పారు. మాడ్గుల మండలం నల్లవారిపల్లి గ్రామంలో గురువారం రైతులు పత్తి విత్తనాలు నాటుతున్నారు. పంట పొలాలను సందర్శించి రైతులకు తగిన సూచనలు చేశారు. సేంద్రియ ఎరువులు వాడి పంట దిగుబడులను పెంచుకోవాలని సూచించారు.

## నిరుపేద విద్యార్థులకు సహకారం అందిద్దాం



**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**
**ప్రజా గొంతుక వనపర్తి జిల్లా**

వనపర్తి జిల్లాలవిద్యావ్యవస్థను పటిష్టపరచుకుందామని, జిల్లాలోని నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి ఉత్తమ విద్యాను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు

గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని కస్తూర్బా విద్యాలయాల ప్రత్యేక అధికారులకు, ఎస్టి, ఎస్సీ, మైనార్టీ, బిసిపాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు జిల్లా విద్యాధికారి తో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు సమస్యల పరిష్కారానికి కావలసిన నివేదికలను తయారు చేసి ఇవ్వాలని అధికారులకు ఆయన సూచించారు పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు చాలామంది విద్యార్థులు అభ్యర్థనలు తీసుకువస్తున్నారని అలాంటి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిధిలోని పాఠశాలలో కళాశాలలో వారికి విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పించాలని అందుకు సంబంధించిన అనుమతులు తాను తీసుకువస్తానని ఎమ్మెల్యే వారికి సూచించారుప్రతి ఒక్కరు నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో విద్యావ్యవస్థను ప్రతిష్టపరిచేందుకు సహయ సహకారాలు అందించాలని ఆయన వారిని కోరారు



## ముఖ్య అతిధిగా పాల్గొన్న పొదెం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కాంగ్రెస్ పార్టీ టీ పీసీసీ ఉపాధ్యక్షులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు %డ% రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య చర్ల మండలంలోని సి. కత్తిగూడెం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా హాజరయ్యారయ్యారు. విన్నర్స్ మామిడిగూడెం టీం కు మొదటి బహుమతి 30,000/- షీల్డ్ పొదేం వీరయ్య చేతులమీదుగా ఇవ్వడం జరిగింది, రన్నర్స్ గా నిలిచిన సి. కొత్తూరు గుట్టబోరు యూత్ కు 20,000/-రూ. షీల్డ్,జడ్పీటీసీ ఇర్ప శాంత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ చేతుల మీదుగా బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నల్లమల వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ మడకం పద్మజ,గుండేపూడి భాస్కర్ రావు,సుందరి సురేష్, చీమకుర్తి సాయి చరణ్, తోటమళ్ళ వరప్రసాద్,ఇర్ప శ్రీనివాస రావు,ఆవుల పుల్లారావు,లింగాపురం మాజీ సర్పంచ్ సరియం రాధ,కాకర్ల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలి



ప్రజా గొంతుక జూన్ 13 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుంచి వలస వచ్చి 30 సంవత్సరాలుగా ఇక్కడే స్థిర నివాసం ఉంటున్న ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికేట్ ఇవ్వాలని గురువారం నాడు ములకలపల్లి మండలంలో రాచన్నగూడెం గ్రామం లో జరిగిన సమావేశంలో ఆదివాసీలు ప్రభుత్వాన్ని కోరారు.వలస ఆదివాసీల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశం లో 22 గ్రామాలనుంచి ముఖ్య నాయకులు హాజరై వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.తమపై ప్రభుత్వం వివక్ష చూపుతుందని,దీనిమూలం గా రెండోవ తరగతి పౌరులుగా అవమానం చవిచూస్తున్నామని అవేదన వ్యక్తం చేశారు.గత 30 ఏళ్లుగా పోడు సాగుచేస్తుంటే ప్రభుత్వం తమకు హక్కు పత్రాలు ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తుందన్నారు.తమ గ్రామాలకు నేటికీ ఎలాంటి గుర్తింపు లేకుండా నిత్యం సమస్యలతో సతమతం అవుతున్నామన్నారు.ఆదివాసీలు ఐక్యంగా పోరాడి హక్కులు సాధించు కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మడకం రవి,వెట్టి ముఖేష్,సాయం మంగు,మడవి ఎడమ,సోయం లక్ష్మణ్,నందులాల్,చందు,రమేష్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులను కలిసిన రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్





కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం బిజెపి పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి ఢిల్లీలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగపురం కిషన్ రెడ్డిని, అదేవిధంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో ఉన్నతమైన స్థానాన్ని సంపాదించి రాష్ట్ర ఖ్యాతిని సాధించారని కొనియాడారు.మీ యొక్క హాయంలో కేంద్రం నుంచి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాలకు అధికంగా నిధులు కేటాయించి చేవెళ్ల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేలా ప్రయత్నం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల పాలనలో అంతా హస్తవ్యస్తం

-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుందాం వనపర్తి జిల్లా గోపాల్పేట సర్వసభ్య సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పట్టణాలు, పల్లెలు, ప్రభుత్వ పాలన మొత్తంగా హస్తవ్యస్తంగా మారిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో మనందరం సమిష్టి సహాయ సహకారాలతో ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ వెళ్దామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు పనులు చేసిన కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా ఒక్కొక్కటిగా అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని ఆయన పేర్కొన్నారు మహిళా సంఘాల బలోపేతాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాలల విద్యార్థులకు దుస్తువులను అందించే అవకాశం కల్పించిందని ఆయన పేర్కొన్నారు ఏదేమైనా పార్టీలకతీతంగా అందరం కలిసి ముందుకెళ్తే నియోజకవర్గ అభివృద్ధి అతి త్వరలో సాధిస్తామని ఆయన పేర్కొన్నారు మండలంలోని ఎంపీటీసీలకు ప్రజాప్రతిలకు శాలువాలతో సన్మానం చేశారు ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మండల అధికారులు నాయకులు



ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## డిండి ఎస్సై రాజు ను సస్పెండ్ చెయ్యాలి, దళిత నాయకులు

ఇన్చార్జి సీఐ నరసింహులు కి వినతిపత్రం

ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి:

దేవరకొండ పట్టణ కేంద్రంలో డిండి ఇన్చార్జి సీఐ నరసింహులు కి దళిత సంఘాల నాయకులు డిండి ఎస్సై ను సస్పెండ్ చెయ్యాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా, ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ, డివైజేఏసీ చైర్మన్ ఎర్ర కృష్ణ జాంభవ్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన తాజామాజీ సర్పంచ్ భర్త పేట వెంకటయ్య ను కావాలనే ఉద్యేశ్యంతో అసభ్య పదజాలంతో తిడుతూ,దుశించిన డిండి ఎస్ఐ రాజుపై చర్యలు తీసుకోవాలని గురువారం దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సిఐ నరసింహులు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎస్సై రాజు పై శాఖ పరమైన చర్యలు తీసుకోని బాధితులకు న్యాయం చెయ్యాలని కోరారు. ఎస్సై రాజునూ సస్పెండ్ చేసే వరకు పోరాటం చేస్తామని, అవసరమైతే పోలీస్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు.అదేవిదంగా రాష్ట్రంలో దళిత ప్రజా ప్రతినిధుల, ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, దళితులను పోలీస్ లు తరుచుగా అసభ్య పదజాలం ఉపయోగిస్తూ, కనీసం దళిత సమాజాన్ని మనుషులు అన్న బావనే లేకుండా దుశించడం కరెక్ట్ కాదని అన్నారు. సామాన్యులకు అండగా బాధ్యత యుతంగా ఉండల్సిన పోలీస్ లే ఇలా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని వాళ్ళ సామాన్య ప్రజానీకానికి నమ్మకం పోతుంది అని అన్నారు.దేవరకొండ నియోజకవర్గంలో తరుచు ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్న ఇంత వరకు వారి పై ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు కనీసం వారు ఇచ్చిన పిర్యాదులపై ఇప్పటి




వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని అన్నారు.వెంటనే గతంలో ఇచ్చిన పిర్యాదులపై పున పరిశీలన చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పొట్ట మురళి, ఎర్ర యాదగిరి, కొమ్ము రాజశేఖర్,పేట వెంకటయ్య,ఎర్ర నర్సింహా , హరి కృష్ణ,తరి గోవర్ధన్, అందుగుల సైదులు, ఎర్ర బిక్షపతి,నాగిళ్ళ ఆంజనేయులు,వంశీ, ఈశ్వర్, ఇద్దయ్య,నర్సింహా, సైదులు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ పై విచారణ జరపాలి

-ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదాల్ల శరత్

వరంగల్, జూన్ 13 (ప్రజా గొంతుక):

గ్రేటర్ వరంగల్ నగరంలోని శివనగర్ అండర్ బ్రిడ్జి జీవుల వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీకేజీ జరిగిన దానిపై అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్లే కార్ట్ నిరసన చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదాల్ల శరత్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని మే 5న పరీక్షను నిర్వహించడం జరిగిందని, దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని, ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థినీల తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. వారి అనుమానాలకు ప్రత్యక్ష సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుందని,కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలని, దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర



ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శివ, అభిరామ్, రాజు, సంతోష్, రమేష్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం నుంచి కార్ రేసింగ్ వరకు అవినీతే

కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కాళేశ్వరం నుంచి మొదలు పెడితే కార్ రేసింగ్ వరకు అన్నింటిలో కేసీఆర్ అవినీతి బయట పడ్డదని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు.తమ ప్రభుత్వ హయాంలో అవినీతే జరగలేదని హరీశ్?రావు, జగదీశ్ రెడ్డి ఇ సుద్దపూసల్లా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ చెప్పితేనే చేశామని స్వయానా అప్పటి అధికారులే విచారణలో చెప్పారన్నారు. ఏ తప్పు చెయ్యనప్పుడు విచారణకు ఎందుకు హాజరు కావడం లేదని, వాయిదాలు ఎందుకు కోరుతున్నారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ లో కేటీఆర్, కవిత, కేసీఆర్ అందరూ భాగస్వాములేనని అన్నారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ను ప్రజలు నిలదీస్తరని, కానీ కేసీఆర్? చేసిన అవినీతిని వెలికి తీసేవరకు వదిలేది లేదని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ హెచ్చరించారు. అవినీతికి కేసీఆర్? కుటుంబం బ్రాండ్ అంబాసిడర్లని ఎద్దేవా చేశారు. విద్యుత్ కొనుగోలు లో జస్టిస్ నరసింహా రెడ్డి కమిటీ విచారణకు పిలుస్తే కేసీఆర్ ఎందుకు గడువు అడుగుతున్నారని ప్రశ్నించారు. అవినీతికి కేరాఫ్ కల్వకుంట్ల కుటుంబమని ఆరోపించారు. ఇప్పటికే కవిత లిక్కర్ కుంభకోణంలో జైల్లో ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో 5వేల పాఠశాలను మూయించారన్నారు. కానీ సింగిల్ టీచర్ ఉన్న



పాఠశాలలు కూడా నడిపిస్తాం అని సీఎం చెప్పారని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల కల్వకుంట్ల కుటుంబ అవినీతిపై జరుగుతున్న విచారణ కొంత ఆలస్యమైందన్నారు. చివరకు సంతోష్ రావు కూడా హరిత హారంలో మొక్కల కొనుగోలులో భారీ ఎత్తున అవినీతి చేశాడని ఫైర్? అయ్యారు. గొర్రెలు, చేపల పంపిణీ నుంచి మొదలు పెడితే శానిటరీ ప్యాడ్స్ వరకు అన్నింటిలోనూ అవినీతి చేశారని మండిపడ్డారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య : సీతక్క

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 13: ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ప్రైవేట్ పాఠశా లలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకు న్నాయని, ప్రతి పేదవారికి ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పంచాయితీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

గురువారం బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో పంచాయి తీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి 2024-25 విద్య సంవత్సరంలో విద్యార్థు లకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద విద్యా ర్థులకు ప్రభుత్వ పాఠశాలల నాణ్యమైన విద్య అందించ డమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ మని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన జరుగుతుందని పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాలు, ఉచిత భోజనం , ప్రభుత్వ వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు ఉచిత వసతి తో పాటు కాస్మెటిక్స్ ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యా రంగాలకు పెద్దపీట వేసిందని విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉందని పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటారని ప్రభుత్వ పాఠశాలలలో వారి ఉజ్వలమైన భవిష్యత్తుకు మొదటి అడుగు పడుతుందని విద్యార్థులు వారి తల్లి తండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలని అన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే గొప్ప విజయాలు సాదిస్తున్నారని , మహనీయుల జీవిత చరిత్ర , వారు చేసిన కృషి , సాధించిన విజయాలు విద్యార్థులకు పాఠ్య అంశాలు గా బోధించాలని మంత్రి సూచించారు.

గ్రామాలలో ఉండే ప్రాథమిక పాఠశాలలలో అగన్వాడి కేంద్రలలోని చిన్నారులకు ఈ విద్య సంవత్సరం నుంచి ఇంగ్లిష్ మీడియం నర్సరీ విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలు నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని , విద్య ద్వారా వచ్చే విజ్ఞానాన్ని ఎవరు దోచుకోలేరని, విజ్ఞానం తరగని నిధి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్య అర్హతలు కలిగిన ఉపాధ్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నారని , పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాటశాలల్లో అత్యధిక విద్యార్థుల నమోదు కొరకు జూన్ 6 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని ఆమె సూచించారు.

2024-25 విద్య సంవత్సరంలో జిల్లాలో చదివే 19,645 మంది పిల్లలకు ఒక జత ఉచిత ఏక రూప దుస్తులను మహిళ సంఘాల ద్వారా కుట్టించడం జరిగిందని వాటికోసం



ప్రభుత్వం ఒక జత కు 75 రూపాయలు చెల్లించడం జరుగుతుందని జిల్లాలో మొత్తం ఈ విద్య సంవ త్సరంలో 1,71,150 ఉచిత పాఠ్య పుస్తకాలకు గాను 1,42,510 పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, 95,913 ఉచిత నోట్ పుస్త కాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమీటీల ద్వారా మౌలిక వసతుల కల్పించడం కోసం జిల్లా లోని ప్రభుత్వ, లోకల్ బాడీ, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల, గురుకులలో 367 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ లను నూతనంగా నియమించి మౌలిక వసతుల కల్పన కొరకు సుమారు రూ. 6.91 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఐటీడీఏ పరిధిలోని 99 ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలల్లో కూడా ఇట్టి పనులను చేపట్టడం జరుగు తుందని, అందులో భాగంగా నేటి వరకు 256 పాఠశాలల్లో ఎంపిక చేసిన అన్ని రకాల పనులు పూర్తి చేస్తున్నాం అని పాఠశాలలో 95% పనులు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ విద్య సంవత్సరంలో పాఠశాలలకు 6268 డ్యుయల్ డెస్క్ లు, 449 గ్రీన్ చాక్ బోర్డు లు అందించడం జరుగు తుందని తెలిపారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి లక్ష్య సాధనకు కృషి చేసి తల్లి దండ్రుల కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా విద్యను అభ్యసించా లని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ములుగు ఎంపీపీ గండ్ర కోట శ్రీదేవి,డి ఈ ఓ పాణిని, డీఎస్పీ రవీందర్, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, ఎం ఈ ఓ లు, విద్యార్థిన, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండజిల్లా//

ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న హమాలీలను ఉద్యోగులుగా గుర్తించాలిలి

హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీలకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ హోల్ అమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములులి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

బుధవారం నల్లగొండ పట్టణంలోని టీజి బీసీఎల్, ఎఫ్సిఐ, ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలీలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ అసంఘటిత రంగంలో ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తున్న హమాలీలకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో హమాలీలకు పిఎఫ్, ఈఎస్ఐ ,ప్రమాద బీమా, పెన్షన్ తదితర సౌకర్యాలతో హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గోదాముల దగ్గర మంచినీళు ,, భోజనశాల, సైకిల్ స్టాండు, విశ్రాంతి గదులు నిర్మించాలని, ప్రభుత్వ సంస్థల లో ఎగుమతి దిగుమతి పనులు చేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నేటికీ బజార్లో కూరగాయల మార్కెట్లు 100 కేజీల పైగా బస్తాలు వస్తున్నాయని ఐఎల్ఓ తీర్మానం ప్రకారం 40 కేజీల బస్తాలను అన్ని ప్రాంతాల్లో కచ్చితంగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన హమాలీలకు కనీస పెన్షన్



6000 నిర్ణయించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో తెలంగాణ హోల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, టిజి బిసిఎల్ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సల్లా యాదయ్య కార్యదర్శి లొడంగి ఉపేందర్, ఎఫ్సిఐ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పల్లె నగేష్,ఎలక్ట్రిసిటీ స్టోర్ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కత్తుల యాదయ్య, కార్యదర్శి శంకర్, యాదగిరి రెడ్డి, వంగూరు అశోక్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా నిర్దిష్టమైన ఆర్థిక ప్రణాళిక కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు.

రిటైర్మెంట్ ప్రణాళిక రూప కల్పన, భీమా వల్ల ఉపయోగాలు, స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు, ఆర్థిక అంశాల్లో మహిళల పాత్ర వంటి పలు అంశాలను జిల్లా కలెక్టర్ ఉద్యోగులకు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ప్రతి మనిషికి వ్యక్తిగత ఆర్థిక ప్రణాళిక ఉండాలని, పటిష్టమైన ఆర్థిక ప్రణాళిక ఉండటం వల్ల మన జీవనం మెరుగవుతుందని అన్నారు.

మన జీవితంలో వచ్చే ఖర్చులను ముందుగా అంచనా వేసి దాని ప్రకారం అవసరమైన ఆర్థిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఆర్థికంగా పటిష్టంగా ఉండటం వల్ల మనకు మానసిక ఒత్తిడి తగ్గుతుందని, ఆపద సమయంలో ఉపయోగ పడతాయని, భవిష్యత్తులో వచ్చే పిల్లల చదువు, పెళ్ళిలు వంటి ఖర్చులకు వినియోగించుకోవచ్చని అన్నారు.

మన జీవితంలో వీలైనంత త్వరగా ఆర్థిక ప్రణాళిక రూపోందించుకోవాలని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే మన ఆదాయంలో కొంత మేర పొదుపు చేయాలని కలెక్టర్ సూచించారు. రోజు రోజుకు మనకు వయస్సు పెరుగుతుందని, పదవీ విరమణ పొందిన తర్వాత కూడా స్వతంత్రంగా జీవించేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

మన ఆదాయంలో కొంత భాగం భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని, చిన్న మొత్తంతో నైనా ఆదా చేయడం ప్రారంభించాలని, అవసరం లేనప్పుడు మనం డబ్బును ఆదా చేస్తే, అవసరం వచ్చినప్పుడు ఆదా చేసిన నగదు మనల్ని కాపాడుతుందని అన్నారు.

ప్రతి ఉద్యోగి కాంపౌండింగ్ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, భవిష్యత్తు కోసం మనం ఆదా చేసే సొమ్ము











మార్కెట్ లో పెట్టుబడిగా పెడితే మంచి రిటర్న్స్ వస్తాయని, ఎంత సమయం మార్కెట్ లో పెట్టుబడులు పెడితే అంత అధికంగా లాభాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.

మార్కెట్ లో పెట్టుబడులు పెట్టే సమయంలో మనం రేట్ ఆఫ్ రిటర్న్స్, ద్రవ్యోల్బణం అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని, మనకు ఎంత రిటర్న్ వస్తున్నాయి, భవిష్యత్తులో ద్రవ్యోల్బణం ఎంత పెరుగుతుంది, మన కొనుగోలు శక్తి ఎంత ఉంటుంది, మన అవసరాలు ఎలా ఉంటాయి అనే అంశాలను పెట్టుబడి పెట్టే సమయంలో దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు.

ప్రస్తుతం మనకు ఉన్న కొనుగోలు శక్తి భవిష్యత్తులో సైతం తగ్గకుండా మన ఆర్థిక ప్రణాళిక రూపోందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగులు మార్కెట్ లలో లాంగ్ టర్మ్ పెట్టుబడులు పెట్టాలని, కొన్ని సమయాలలో ఆటు పోట్ల కారణంగా మార్కెట్ తగ్గిపోతుందని , మరికొన్ని సమయాలలో పెరుగుతుందని, సరాసరి చూసుకుంటే తప్పనిసరిగా 10 సంవత్సరాల సమయానికి మార్కెట్ పెరుగుతుందని, అనవసరంగా కంగారు పడి మన పెట్టుబడులను ఉపసంహరించుకోవద్దని కలెక్టర్ సూచించారు.

మన ఆదాయంలో కొంత భాగాన్ని పెట్టుబడి పెట్టే సమయంలో ఒకే చోట మొత్తం సేవింగ్స్ పెట్టుబడి పెట్టవద్దని, బంగారంలో కొంత, భూమిపై కొంత, మార్కెట్లో కొంత వైవిధ్యంగా వివిధ రంగాల్లో మన పెట్టుబడులను పెట్టాలని కలెక్టర్ అన్నారు.

మనం పెట్టుబడి పెట్టే సంస్థ యొక్క గడిచిన 10 సంవత్సరాల రేట్ ఆఫ్ రిటర్న్ సరాసరి పరిశీలించి పెట్టుబడులు పెట్టాలని, రాబోయే ద్రవ్యోల్బణం కంటే మనకు వచ్చే రిటర్న్స్ అధికంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.

స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులను సెబీ, ఆర్.బి.ఐ సంస్థలు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తాయని కలెక్టర్ తెలిపారు. డి మాట్ స్టాక్స్ ద్వారా మనం స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టవచ్చని అన్నారు. పబ్లిక్ బ్యాంకుల ద్వారా మనం నేరుగా స్టాక్స్ కొనుగోలు చేయవచ్చని, స్టాక్స్ కొనుగోలు సమయంలో బ్యాంకులకు నిర్దిష్టమైన రుసుము చెల్లించాలని, లాభంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వాటా ఇవ్వవద్దని అన్నారు.

రిటైర్మెంట్ సమయానికి మన అవసరాలు, బాధ్యతలు తీరిపోయి, రిటైర్మెంట్ జీవితం సాఫీగా ప్రశాంతంగా గడిపేలా ఆర్థిక ప్రణాళిక ఉండాలని, మన దగ్గర ఉన్న నగదును చాలా ఆలోచనతో సరిగ్గా పెట్టుబడులు పెట్టాలని కలెక్టర్ సూచించారు.

ఆర్థికంగా పక్కా ప్రణాళికలు రూపోందించు కున్నప్పటికి జీవితంలో ఆపదలు ఏ సమయంలో నైనా రావచ్చని, అటువంటి సమయంలో మన కుటుంబం నిలదొక్కు కునేందుకు ప్రతి ఉద్యోగి తప్పని సరిగా జీవిత భీమా, కుటుంబానికి ఆరోగ్య భీమా కలిగి ఉండాలని, మనం కట్టే భీమా పూర్తి వివరాలు మనకు తెలిసి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.

అనంతరం ఎల్.ఐ.సి, ఎస్.బి.ఐ లైఫ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్స్, ఎస్.బి.ఐ బ్యాంకు నుంచి వచ్చిన ఆర్థిక నిపుణులు వివిధ పాలసీలను వివరించారు.

ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం: ఇద్దరు మృతి

మరో ఇద్దరికీ తీవ్ర గాయాలు

ప్రజగొంతుక న్యూస్/ మంథని /జూన్ 13



తెలంగాణ జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి ఓవర్‌టెక్, మద్యం తాగి నడపడం, అతి వేగం తదితర కారణాల వల్ల ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఎందరో అమాయకులు బలవుతు న్నారు.కుటుంబాలు చిన్నభిన్నమవుతున్నాయి. తాజాగా ఈరోజు భూపాల పల్లిజిల్లా దామరకుంట, విలాసాగర్,గ్రామాల మధ్య ఈరోజు మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది, దామరకుంట,నుండి గంగారం వైపు బైకుపై వెళ్తున్న వడ్ల బాపు, విలాసాగర్ గ్రామానికి చెందిన కాపర బోయిన రాజయ్య అవసరం నిమిత్తము విలాసాగర్ నుండి దామరకుంట వెళుతున్న క్రమంలో రెండు బైకులు ఎదురుగా ఢీకొన్నాయి.దీంతో ఇద్దరు కింద పడి పోగా, వారి వెనకాలే వస్తున్న ఇసుక ట్రాక్టర్ అదుపు తప్పి ఇద్దరు వ్యక్తుల పై నుండి వెళ్లిపోవడంతో అట్ల బాపు అక్కడే మృతిచెందగా, తీవ్ర గాయాలతో ఉన్న రాజయ్య ను కాటారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో చనిపోయాడు.సంఘటన స్థలానికి చేరుకున్న కాటారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సంఘటనకు సంబంధించిన మరికొన్ని వివరాలు తెలియవలసి ఉంది

## 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మండల పరిధిలోని చిన్న నల్లబల్లి గ్రామం వద్ద గురువారం ఉదయం దుమ్ముగూడెం పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే ఎస్సై కేశవ్ వారి సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక ఆటోలో ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా ఉండడంతో వారిని విచారించగా, వివిధ గ్రామాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని సేకరించి చింతూరు మండలం చట్టి గ్రామానికి చెందిన అస్గర్ అనే వ్యక్తికి ఎక్కువ ధరకు అమ్ముతామని వారు పోలీసులకు తెలిపారు. దీంతో రేషన్ బియ్యం కొంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కూనవరం మండలం, కూటూరు గ్రామానికి చెందిన గుడివాడ గంగాధర్, సున్నం విజయ్ లపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి, పట్టుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకి అప్పగించారు.

## క్రికెట్ టోర్నమెంట్లో బహుమతులు ప్రధానం చేసిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి //షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా //త్రిపురారం మండలం//

నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం బాబుసాయిపేట గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో మొదటి బహుమతి సాధించిన బోయ గూడెం గ్రామ వాస్తవ్యులు రవీందర్ రెడ్డి ,టీం కు ముప్పై వేల రూపాయలు ప్రధానం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి రెండవ బహుమతి సాధించిన ఆర్ సి టీం బాబుసాయిపేట గ్రామ టీం కు ఇరవై వేల రూపాయలు ప్రధానం చేసిన మండి వీరయ్య ,మరియు మూడవ బహుమతి సాధించిన వాళ్ళకి చెదురుపల్లి నాగరాజు, పదివేల రూపాయలు ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, సక్రు నాయక్,గోపగాని నర్సయ్య, భరత్ తేజ, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, ఇస్రం లింగస్వామి మరియు బాబుసాయిపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న సన్మానించిన నాగపురి కిరణ్



ప్రజా గొంతుక ప్రతినిధి/ జనగామ

ఉమ్మడి వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిచిన తీన్మార్ మల్లన్న ప్రమాణస్వీకారం కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భముగా ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నకు అభినందనలు తెలిపి, పుష్పగుచ్ఛం అందించి, శాలువలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలవడం సంతోషకరమైన విషయమని, ఈరోజు వారి ప్రమాణస్వీకారంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు.

## నల్ల పోచమ్మకు బోనాలు

ప్రజా గొంతుక న్యూస్

రాయికల్ :



రామాజీపేట గ్రామంలో గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఓనర్స్ కలిసి గురువారం నాడు డబ్బు చప్పుల్లు బోనాల ఊరేగింపుతో భక్తిశ్రద్ధలతో నల్ల పోచమ్మ కు బోనాలు సమర్పించారు

# సివిల్ సర్వీసెస్ గైడెన్స్ శిక్షణకు జూన్ 30 లోగా దరఖాస్తులు...

**- జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

సివిల్ సర్వీస్ ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ కోసం జూన్ 30 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు (ప్రిలిమ్స్ మెయిన్స్, ఇంటర్వ్యూ )

ఎస్టీ, ఎస్సీ, బి.సి. అభ్యర్థులకు హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్ ద్వారా రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ అందించేందుకు జిల్లాల్లోని ఎస్టీ, ఎస్సీ, బి.సి. అభ్యర్థుల నుంచి ఆన్లైన్ దరఖాస్తులు కోరుతున్నామని అన్నారు.

అభ్యర్థులకు ఆబ్జెక్టివ్ టైప్ ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం మూడు లక్షలకు మించరాదని, అభ్యర్థులు జూన్ 30 వరకు %హ్ట్రజూ://ఠబఎఎఱఅతీఎశ్రీవ.ఎస్ట్రస్ట్ర.స్త్రశీఙ.ఱఅ% ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్ లైన్ దరఖాస్తు, సూచనలు %హ్ట్రజూ://ఠబఎఎఱఅతీఎశ్రీవ.ఎస్ట్రస్ట్ర.స్త్రశీఙ.ఱఅ, హ్ట్రజూ:7//ఖన్.వశ్రీఖఅస్తుఖు.స్త్రశీఙ.ఱఅ% వెబ్సైట్లో అందుబాటులో ఉంటాయని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 6281766534 నందు అన్ని పని దినాలలో ఉదయం 10-30 నుంచి సాయంత్రం 5 గంటల లోపు సంప్రదించాలని డి.జనార్ధన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మనుగడ కోసమే మావోయిస్టులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు.పోలీస్ శాఖ





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల సరిహద్దు తెలంగాణ-చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన పూసుగుప్ప అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసీలు తాము అడవులలోనికి వెళ్ళాలంటే మావోయిస్టులు పెట్టిన మందుపాతరల వలన ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో,పోలీసులు అటవీ ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేయగా బూబీ ట్రాప్స్ బయటపడ్డాయి.మావోయిస్టులు గుంతలు త్రవ్వి ఏర్పాటు చేసిన 58 బూబీ ట్రాప్స్ నుంచి 3350 పదునైన కడ్డీలను తొలగించి పోలీసులు వాటిని స్వాదీనం చేసుకోవడం జరిగింది.తెలంగాణ-ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే అమాయకపు .ఆదివాసీలు,జంతువులు సంచరించే ప్రాంతాలలో వారు అమర్చిన ఐ ఐఈడి లు,బూబీ ట్రాప్స్ వలన ఇప్పటికే చాలామంది ప్రాణాలను కోల్పోవడం,తీవ్రంగా గాయాలపాలవ్వడం జరుగుతుంది.కావున సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు,ఎదురు కాల్పులు జరిగినప్పుడు నిజనిర్ధారణ పేరుతో హడావిడి చేసే ప్రజాసంఘాలు ఆదివాసీల పట్ల ఎందుకు పట్టించుకోవడం లేదు అటవీ ప్రాంతాన్ని ఒక కోటలాగా తయారుచేసుకుని ఎవ్వరూ తమ దగ్గరకు చేరకుండా ఇలాంటి నీచమైన పనులకు తెగబడుతున్నారు."జల్ జమీన్ జంగల్" తమవే అనుకు నే .సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు జరిగే నష్టానికి పూర్తి బాధ్యత మావోయిస్టు పార్టీ వహించాలని,తెలంగాణ-ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల సంక్షేమం,అభివృద్ధి కొరకు ప్రభుత్వం కృషి చేస్తున్నది.కావున ప్రభుత్వానికి సహకరించాల్సిందిగా ప్రజలకు పోలీస్ శాఖ వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

### గంజాయి సాగు, రవాణా

# జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

**- మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు**

ప్రజా గొంతుక పెద్దపల్లి :



జిల్లాలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం నిర్వహించారు.

జిల్లా నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం లో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయ్ సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాధక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి విద్యా సంస్థలు చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అత్యంత కఠినంగా మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.

మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ విస్తరణ అధికారులతో తనిఖీ చేయించాలని, మారు మూల గ్రామాలు, బార్డర్ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గంజాయి మొక్కలు కనిపిస్తే పోలీసు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.

అటవీ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు.

జిల్లాలోకి మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణా కాకుండా చెక్ పోస్టుల వద్ద పకడ్బందీ నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని, మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో అవసరమైన ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను పోలీస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలని, మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం,జువైనల్ యాక్ట్ గురించి అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, డ్రగ్స్ ఇన్స్ పెక్టర్ పి.శ్రావణ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా రవాణా అధికారి రంగారావు, జిల్లా ఎక్సైజ్ శాఖ, వ్యవసాయ శాఖ సంబంధిత సెక్షన్ అధికారులు, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో క్యాంపులు ఏర్పాటు చేసి అర్హులకు టీకాలు వేయాలి...

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

ప్రజా గొంతుక పెద్దపెల్లి :



జూలై 1 నుంచి క్షయ వ్యాధి నివారణకు వ్యాక్సినషన్ కొరకు చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా క్షయ వ్యాధి ఫోరం రివ్యూ సమావేశం నిర్వహించారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,, వయోజనులకు క్షయ వ్యాధి నివారణ కోసం టీకా కార్యక్రమం చేపట్టామని, ఇందు కోసం హెడ్ కౌంట్ సర్వే చేసి లబ్దిదారులను గుర్తించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సంవత్సరం నుండి మన రాష్ట్రంలో ప్రారంభిస్తున్నామని, బిసిజి వాక్సిన్ ఎప్పటి నుంచో పిల్లలకు ఇస్తున్నామని, అదే వాక్సిన్ అడల్ట్ డోస్ పెద్దలకు ఇస్తారని కావున ఆందోళన అవసరం లేదని అన్నారు.

ఈ వాక్సినేషన్ కార్యక్రమం జూలై 1 నాటి నుండి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రతి గ్రామంలో శిబిరాలను ఏర్పాటు చేసి, గుర్తించిన అర్హులకు వారికి అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె. వి. సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సిఐఓ కె.నరెందర్, ఐఆర్ఎస్ కన్వీనర్ రాజగోపాల్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతక్రియల అనంతరం వచ్చిన బంధువులకు గ్రామస్తులకు భోజనం పంపించిన నివేదితక్క






ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్//నల్లగొండ

జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం// త్రిపురారం//

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ త్రిపురారం మండలం రాగడప గ్రామానికి చెందిన పానుబోతు చంద్రశేఖర్ మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డి వారి యొక్కఎన్ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియల అనంతరం వచ్చిన బంధువులకు గ్రామస్తులకు భోజనాలు పంపించడం జరిగింది

# గజలాపురం ఫ్రెండ్స్ యూత్ కి క్రికెట్ కిట్ పంపిణీ చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//
నాగార్జున సాగర్ నియోజక వర్గం//మాడుగులపల్లి//

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, మాడుగులపల్లి మండలం,గజలాపురం గ్రామ ఫ్రెండ్స్ యూత్ కి క్రికెట్ కిట్ పంపిణీ చేసిన నాగార్జునసాగర్ సేవాప్రదాత బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, సక్రు నాయక్,ఉగ్గిడి నరేష్, దుద్ధిమెట్ల సందీప్, మాదిరాల విజేందర్ రెడ్డి,మాదిరాల వెంకట్ రెడ్డి ,అయితగాని సైదులు,నిఖిల్, కుక్కముడి నవీన్,గడగొట్టి లోకేష్, బైరి వంశీ,ఇస్రం లింగస్వామి, గజ్జల నాగార్జున రెడ్డి,గజ్జల శివానంద రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్గొండ జిల్లా//
నాగార్జునసాగర్ నియోజకవర్గం//కొరివేని గూడెం//

నల్గొండ జిల్లా :నాగార్జునసాగర్ నియోజక వర్గం

అనుముల మండలంకొరివేనిగూడెం గ్రామం మేరెడ్డి వెంకటరెడ్డి మాతృమూర్తి మేరెడ్డి విజయలక్ష్మి దశ దిన కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ సేవా ప్రదాత బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాజరై వారి యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారువీరితోపాటు తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,సక్రు నాయక్,శ్రీకాంత్ రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,గజ్జల శివానంద రెడ్డి,పొలోజు రమేష్ చారి, ఇస్రం లింగస్వామి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# సీఎంను కలిసిన గ్రామీణ ఆర్ఎంపీ, పీఎంపీలు

– స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల నియోజకవర్గం నస్పూర్: తెలంగాణ ఆర్ఎంపీ, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం రోజున హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో కలిసి ఆర్ఎంపీ, పిఎంపిలపై జరుగుతున్న రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలను నిలిపివేయాలని కోరుకుంటూ ముఖ్యమంత్రి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సమస్యను సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని తనిఖీలను నిలిపివేయాలని సంబంధిత పై అధికారులకు ముఖ్యమంత్రి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ మరియు మంచిర్యాల జిల్లా కమిటీ, కరీంనగర్ జిల్లా కమిటీ, జనగామ జిల్లా కమిటీ, నల్గొండ జిల్లా కమిటీ, వరంగల్ రూరల్ కమిటీ, మరియు హైదరాబాద్ రాష్ట్ర అధ్యక్షులు నేతి రాజేశ్వరరావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హనుమంతరావు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బొంగుని రాజమౌళి, ఉపాధ్యక్షులు రోడ్డ రాజేశం, ప్రచార కార్యదర్శి సుంచు శంకర్ వర్మ, మంచిర్యాల్ పట్టణ నాయకులు వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## 96 క్వింటాల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత...



– జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్

ప్రజా గొంతుక సుల్తానాబాద్ :

జిల్లాలో గురువారం పౌర సరఫరాల శాఖ టాస్క్ ఫోర్స్ బృందం నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో 96 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం నిల్వలు పట్టుకోవడం జరిగిందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.

జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ సుల్తానాబాద్ మండలంలోని గట్టెపల్లి రేషన్ దుకాణాలను, ఐతరాజుపల్లి ఓపెన్ ఏరియా నందు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామంలోని రేషన్ షాపు తనిఖీచేసినప్పుడు 52.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఎక్కువగా రేషన్ షాప్ నిల్వలలో గుర్తించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా సుల్తానాబాద్ మండలం ఐతారాజుపల్లి వద్ద ఓపెన్ ఏరియాలో 43.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం గుర్తించామని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందనీ, ఎవరైనా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోబడ తాయని డిసిఎస్ఓ హెచ్చరించారు.

ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## కల్లూరులో ఉచిత కంటి వైద్య శిబిరం



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

డాక్టర్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సిరిసిల్ల ఆధ్వర్యంలో కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం రోజున ఏర్పాటు చేసినట్లు తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు పి ఆకాష్ , ఏ.నిఖిల్ యు.అజయ్,సుధీర్ పాల్గొని కంటి ఇబ్బందులు ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి తగు విధంగా వైద్యాన్ని అందజేస్తామని తెలియజేశారు. అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ కూడా సిరిసిల్లలో తమ సొంత వెహికల్ లో తీసుకువెల్లి ఆపరేషన్ చేస్తామని వైద్యులు తెలిపారని అన్నారు కల్లూరు గ్రామానికి విచ్చేసి కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసిన వైద్య సిబ్బందికి తాజా మాజీ సర్పంచ్ అంజయ్య గ్రామ ప్రజలు ల పక్షాన ప్రత్యేక అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎమ్మెల్యే వంశీకృష్ణ పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అచ్చంపేట లో అనేక మందిపై దాడి చేసి గుండా బాలరాజుగా గొడవలా బాలరాజుగా మారారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్ ఆరోపించారు.మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆరోపణలు గురిగుంజ సామెత లాగే ఉందని ఆయన అన్నారు.అవినీతికి కేరాఫ్ అడ్రస్ గువ్వల బాలరాజు అని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్ హెచ్చరించారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలి



– పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి ఈనెల17 న జరగబోయే బక్రీద్ పండుగను సామరస్యంగా జరుపుకోవాలని పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ అన్నారు ఈ సందర్భంగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన పీస్ మీటింగ్ పలు మతాల పెద్దమనుషులతో పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఏసిపి మాట్లాడుతూ,, గత కొన్ని సంవత్సరాలుగా పెద్దపల్లి పట్టణంలో ఎలాంటి మత పరమైన అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా చూసుకుంటున్న మత పెద్దలను, అదేవిధంగా కొనసాగిస్తూ శాంతి విఘాతంకు పాల్పడకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దపెల్లి సీఐ , ఆర్.కృష్ణ, ఎస్సై బి.మల్లేష్ మత పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భూమయ్య కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాజోజి భూమయ్య కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా గురువారం రోజున కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్ లో నివాసముంటున్న భూమయ్య గృహానికి వెళ్లి మృతుడు రాకేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు నర్సింగరావు వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం ఉపాధ్యక్షులు ఎం ఏ నయిం కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జలపతి రెడ్డి కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణ్ నాయకులు పుప్పాల ప్రభాకర్ కరుణాకర్ రావు తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు

## కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన...



– డ్రగ్ ఇన్స్పెక్టర్ పి. శ్రావణ్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన డ్రగ్ ఇన్స్పెక్టర్ నియామకాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లాకు డ్రగ్ ఇన్స్పెక్టర్ గా నియమితులైన పి. శ్రావణ్ కుమార్ గురువారం బాధ్యతలు తీసుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## బిఆర్ఎస్ యూత్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు లంకా శివ ను పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం పరామర్శించారు. లంక శివ తల్లి రమాదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, లంక శివ కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణ మూర్తి , పార్టీ సీనియర్ నాయకులు సాగి శ్రీనివాసరాజు, పార్టీ మండల అధికారప్రతినిది %వీణ% జానిపాషా, పార్టీ మండల సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామరావు, పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు, పార్టీ %బాజ%సెల్ల్ అధ్యక్షులు మోతుకురి శ్రీకాంత్, పార్టీ యూత్కమిటి అధ్యక్ష కార్యదర్సులు అల్లాడి వెంకట్, జిలకర గంగరాజు, పార్టీనాయకులు కొండపల్లి నరేంద్ర, పార్టీ రైతుసంగం నాయకులు జోగ బుజ్జి, జుంజురి జయసింహా, రాము తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్నేహబంధాన్ని పెంపొందిస్తాయి.. సాక్షి రిపోర్టర్ రాంబాబు



5 రోజుల క్రికెట్ టోర్నమెంట్ విజేతగా మంగువాయిబడవ జట్టు..

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

ఏజెన్సీలోని క్రీడాకారుల నైపుణ్యానికి కొదవలేదని, క్రీడలతో మానసిక ఉల్లాసానికి స్నేహ బంధానికి ఎంతో దోహదపడతాయని దుమ్ముగూడెం మండల సీనియర్ సాక్షి రిపోర్టర్ రాంబాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని అంజుబాక క్రీడా మైదానంలో జరిగిన ఐదు రోజుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిథిగా అయన పాల్గొన్నారు. ఈ ఫైనల్ మ్యాచ్లో మొదటి బ్యాటింగ్ చేసిన మంగువాయిబాడవ జట్టు 10 ఓవర్లు ముగిసేసరికి 88 పరుగులు సాధించింది 89 పరుగుల విజయలక్ష్యం తో బరిలోకి దిగిన రఘు లేవెన్ జట్టు 42 పరుగుల సాధించి ఓటమిపాలంది .ఈ టోర్నమెంట్లో విజేతగా నిలిచిన జట్టుకు 25 వేల రూపాయల నగదు, షీల్డ్ అందించారు. రనర్స్ గా నిలిచిన రఘు 11 బండిరేవ్ జట్టుకు 10వేల రూపాయలు , షీల్డ్ అందించారు .ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల యువ నాయకులు తెల్లం హరికృష్ణ, తునికి కామేశ్వరరావు, నిర్వాహ కమిటీ సభ్యులు చరణ్, ముత్యాలరావు, చంద్రశేఖర్(చింటు )ఉబ్బ వెంకట్, రవి ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలి



–ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు సదుల వినయ్ డిమాండ్

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల లో జరిగిన పత్రిక సమావేశాల్లో ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు సదుల వినయ్ మాట్లాడుతూ 2024 మే 5 నా జరిగిన నీట్ పరీక్షను వెంటనే రద్దు ప్రస్తుత ఫలితాలను రద్దుచేసి తిరిగి నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని డిమాండ్ చేసారు.పరీక్షలో జరిగిన అవకతవకలు జరిగింది అని ఆరోపించారు దేశం ఎప్పుడు లేని విదంగా ఈ సరి 67 మంది కి అల్ ఇండియా ఫస్ట్ రాంక్ రావడం అర్చర్యం గ ఉన్నది దేనికి ఎన్ టి.ఏ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కారణం అని అన్నారు ప్రశ్న ప్రతం మునుగానే లీక్ కావడం వాళ్ళ లక్షలు మంది విద్యార్థులల జీవితాల్లో చెలగాటం కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షల అవకతవకలు జరిగిన విషయం కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్న కేంద్ర ప్రభుత్వం బిజెపి నాయకులకు చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు అదేవిధంగా జూన్ 14వ తేదీకి ప్రకటించవలసిన ఫలితాలను ఆగ మేఘాల పైన జూన్ 4వ తారీఖున ప్రకటించడం ఫలితాలలో మైనస్ మార్కులు ఉన్నప్పటికీ 718 ,719 మార్కులు రావడం ఆశ్చర్యం కలిగించిందని ఒకే పరీక్ష కేంద్రం నుండి 6 మందికి ఒకటో ర్యాంకు రావడం మరియు 67 మందికి ఒకటో ర్యాంకు రావడం ఇదే తొలిసారి ఇలా ఫలితాలు రావడం అనుమానాలతో కూడుకున్నదని నేటి ఫలితాలను రద్దుచేసి తిరిగి పరీక్ష నిర్వహించాలని ఎన్.ఎస్. యు.ఐ నాయకులు డిమాండ్ చేశారు.

## యువకుడిపై చిరుత దాడి





కొత్తపల్లిలో బుధవారం రాత్రి చోటు చేసుకున్న సంఘటన

భయాందోళనలకు గురవుతున్న గ్రామస్తులుప్రజాగొంతుక,చౌడాపూర్: మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం రాత్రి పెంటల శేఖర్ అనే యువకుడిపై గ్రామ సమీపంలోని చెట్ల పొదల్లో మాటు వేసి

ఉన్న చిరుత దాడి చేసింది.ఈ ఘటనలో శేఖర్ కుడిచేతికి తీవ్ర రక్త గాయాలయ్యాయి.

శేఖర్ రాత్రి 9:30 గంటల సమయంలో గ్రామ సమీపంలోని బహిర్భూమికి వెళ్లగా అక్కడ మాటువేసి ఉన్న చిరుత అతడిపై దాడి చేసింది. దాడిలో ఆయన కుడిచేతికి తీవ్ర రక్త గాయాలు అయినా కూడా చిరుత బారి నుండి ఎలాగోలా తప్పించుకొని ప్రాణాలతో బయటపడ్డాడు.ఈ సంఘటనతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. చిరుత దాడిలో ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో వారు ఊపిరిపీల్చుకున్నారు. యువకుడి పై దాడి అనంతరం చిరుత అడవిలోకి వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. ఎలాంటి ప్రాణాపాయం చోటు చేసుకోక ముందే అటవీ శాఖ అధికారులు స్పందించి మనిషి రక్తానికి రుచి మరిగిన చిరుత ఆనవాళ్లను గుర్తించి బోన్ లో బంధించి తీసుకువెళ్లాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


### ఇసుక అక్రమ తవ్వకాలపై హస్తం

# ఉన్న ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

**-గవర్నరుకు బిజెపి నేత సురేష్ రెడ్డి ఫిర్యాదు**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

జిల్లాలోని మానేరు నదిలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై హస్తం ఉన్న ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని కోరుతు తెలంగాణా గవర్నరు సిపి రాధాకృష్ణన్ ను కలిసి గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చెన్నయి గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు పిటిషనుదారులకు అనుకూలంగా వెలువరించిన తీర్పు ప్రతిని గవర్నరుకు అందించారు. అనంతరం సురేష్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో మానేరు నదిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరిగాయని, ఇసుక మాఫియాకు పలువురు అధికారులు వంతపాడారని ఆరోపించారు. దీనిని నిరసిస్తూ మానేరు పరిరక్షణ సమితి ఆద్వర్యంలో పోరాటాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, అధికారుల జోక్యం ఉండటం వల్ల ఇసుకమాఫియాపై చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలం అయ్యారని దుయ్యబట్టారు. అక్రమ తవ్వకాల వలన నదీ పరివాహక ప్రాంత ప్రజలకు, రైతూలకు తీవ్ర నష్టం చేకూరుతుందని తెలియజేసినప్పటికీ పెడచెవిన పెట్టారని విమర్శించారు. దీంతో చెన్నయి గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టును



ఆశ్రయించగా తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చి, ఇరిగేషన్, మైనింగ్ శాఖలకు రూ.50కోట్ల జరిమాన విధించారని వివరించారు. దీనికి బాద్యులైన వారిపై చర్యలు తీసుకునే వరకు ఉద్యమం ఆపబోమని స్పష్టం చేశారు. ఫిర్యాదుపై స్పందించిన గవర్నరు బాద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల్ నియోజకవర్గం శ్రీరాంపూర్: బాధితులకు పోలీస్ అండగా ఉంటూ, సత్వర న్యాయం చేస్తామనే నమ్మకం, భరోసా కలిగించాలి నేరాలు అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ , ఐపిఎస్. ఈరోజు శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ వచ్చిన సిపి, ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ మోహన్, అధికారులు మొక్కలను అందించి ఆహ్వాన పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు, మైన్స్, ముఖ్య మైన ప్రదేశాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకం భరోసా కలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఫ్రీ, ఫెయిర్ మరియు ప్రశాంతంగా ఎన్నికల ముందు ప్రచార కార్యక్రమాలు, ఎన్నికలు ఓటింగ్ ప్రక్రియ, తర్వాత కౌంటింగ్ నిర్వహించడం జరిగిందని, ఇప్పటి నుంచి సాధారణ విధులపై దృష్టి పెట్టడంలో భాగంగా పోలీస్ స్టేషన్ విజిట్ చేసి నేరాలకు సంబంధించిన వివరాలు, లా అండ్ ఆర్డర్ సమస్యల పై, పెండింగ్ లో ఉన్న కేసుల




వివరాలు తెలుసుకొని త్వరితగతికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. జులై 1 -2024 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు - 2024 భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం చట్టాలు అమలు అవుతున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. దానిలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించేలా రామగుండం పోలీస్ కమీషనరేట్ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని,పోలీస్ స్టేషన్ పరిధిలో విసబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని ఆదేశాలు జారి చేయడం జరిగిందని రామగుండం కమీషనర్ ఏం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) తెలిపారు. ఈ కార్యక్రమం లో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు , శ్రీరాంపూర్ సీఐ మోహన్ , శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, ప్రసన్న లు ఉన్నారు.

సీతారామ ప్రాజెక్టు పనులను పరిశీలించిన తెలంగాణ

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీ నివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే శ్రీ పాయం








మణుగూరు జూన్ 13

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను పరిశీలించి సీతారామ ప్రాజెక్టు కాలవ దారిలో పూసుగూడెం పంప్ హౌస్ 2 వరకు పరిశీలించి అనంతరం అధికారులతో రివ్యూ మీటింగ్ లో పాల్గొని ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలనీ సూచనలు ఇచ్చిన ఆర్థికశాఖ, విద్యుత్ శాఖ, మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు,ఉత్తమ్ కుమార్ రెడ్డి, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ శ్రీ పోరిక బలరాం నాయక్, ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి గారు అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారె ఆదినారాయణ, పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలొకాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు



# పర్టిలైజర్ షాపులను తనిఖీ చేసినఏడిఏ విజయచంద్ర..





నేలకొండపల్లి జూన్ 13

నేలకొండపల్లి మండలంలోని మంగాపురం తండా మరియు నేలకొండపల్లి గ్రామంలోని విత్తన దుకాణాలను మరియు ఎరువుల దుకాణాలను కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన వ్యాపారులందరూ చట్టానికి లోబడి వ్యాపారం చేయాలని సూచించారు. రైతులకు ఇచ్చే బిల్లు మీద వారి పూర్తి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని లాట్ నెంబర్లను సరి చూడాలని, రైతు వారీగా విత్తన విక్రయాలను రిజిస్టర్ లో పొందుపరచాలని, ఇటువంటి రిజిస్టర్ లను ప్రతిరోజు తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు విత్తనాలు అమ్మిన రిపోర్టును సమర్పించాలని, రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, స్టాక్ బోర్డు మరియు ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ఏ డీలర్ అయినా ఎం ఆర్ పి కన్నా అధిక ధరలకు అమ్ముతున్నట్లు సమాచారం వస్తే విత్తన చట్ట ప్రకారం వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.అరుణ కుమారి, పాల్గొన్నారు.